కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : బుధవారం, 3 జూలై 2024
సంపుటి: 14, సంచిక: 89, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## నీట్ దోషులను వదిలేది లేదు

**లోక్‌సభలో ప్రధాని మోడీ వెల్లడి**




**న్యూఢిల్లీ జూలై 2(నిఘా న్యూస్):** నీట్ యూజీ పేపర్ లీక్ అంశం దేశాన్ని కుదిపేస్తోంది. ఈ అంశంపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ స్పందించారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మంగళవారం ఆయన మాట్లాడారు. ఆ క్రమంలో పేపర్ లీకేజీ అంశంపై విచారం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీకి కారణమైన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టబోమని విద్యార్థులకు *మిగతా2లో..*

## ఆర్టీసీలో పోస్టుల భర్తీకి అనుమతి




**హైదరాబాద్ జూలై 2(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఖాళీగా ఉన్న 3035 పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రతిపాదనలు పంపిన అన్ని *మిగతా2లో..*

# రాహుల్ గాంధీవి... పిల్ల చేష్టలు

**ఈ దేశం రాహుల్‌ని ఎన్నటికీ క్షమించదు**

### హిందువులను అవమానించిన రాహుల్ గాంధీ



ప్రజల సానుభూతి పొందేందుకు పిల్లోడి డ్రామాలు

**సభను తప్పుదోవ పట్టించొద్దని మోడీ హెచ్చరిక**

**గతమంతా కుంభకోణాలు అవినీతిమయం**

**దేశాన్ని దివాళా తీయించిన కాంగ్రెస్ పాలన**

**కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశాం**

**ఎపి సహా అనేక రాష్ట్రాలలో ఎన్‌డిఎ పాలన ఏర్పడింది**

**రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ప్రధాని మోడీ**

**మోడీ ప్రసంగిస్తుండగా మణిపూర్ అంటూ నినాదాల హోరు**

**న్యూఢిల్లీ జూలై 2(నిఘా న్యూస్):** కాంగ్రెస్ పాలనలో కుంభకోణాలు, అవినీతి చర్యలు, దేశం పట్ల నిర్లక్ష్యం కారణంగా దేశం దివాళ తీసిందితప్ప మరోటి కానరాదని ప్రధాని మోడీ తూర్పారా బట్టారు. దేశంలో గతమంతా మిధ్య అని, ఈ పదేళ్లలోనే దేశం అన్ని రంగాల్లో దూసుకుని పోతోందని అన్నారు. దేశంలో కొన్ని దశాబ్దాల పాటు బుజ్జగింపు రాజకీయాలు కొనసాగాయి. దాంతో దేశం తీవ్రంగా నష్టపోయింది. 2014లో దేశం నిరాశ, నిస్పృహలో కూరుకు పోయింది. ప్రజలంతా ఆత్మ విశ్వాసాన్ని కోల్పోయారు. ఆ సమయంలో ప్రతి సామాన్యుడి నోట ఒకటే మాట వినబడేది ఈ దేశంలో మార్పు రాదా?' అని..! అప్పుడు ఏ పేపర్ చూసినా కుంభకోణాల వార్తలే కన్పించేవి. గత *మిగతా2లో..*





## హాథ్రస్ సత్సంగ్‌లో 116 మంది మృతి

**సమీప ఆసుపత్రులకు క్షతగ్రాత్రుల తరలింపు**

**ప్రధాని మోడీ, సిఎం యోగీ దిగ్భ్రాంతి**

**సంఘటనా స్థలంలో ముమ్మరంగా సహాయక చర్యలు**



*లక్నో జూలై 2(నిఘా న్యూస్)* ఉత్తర్‌ప్రదేశ్ లోని హాథ్రస్ లో పెను విషాదం చోటుచేసుకుంది. ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భారీ తొక్కిసలాటలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో దాదాపు 116 మంది ప్రాణాలు కోల్పోయారు. రతిభాన్ పూర్‌లో శివారాధన కార్యక్రమ సమయంలో తొక్కిసలాట జరగడంతో ఈ దుర్ఘటన సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. వారిలో మహిళలు చిన్నారులు ఉన్నారు. వెంటనే వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ దుర్ఘటనపై హాథ్రస్ జిల్లా మెజిస్టేట్ ఆశీష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తు చేస్తోంది. ఇది ఓ ప్రైవేటు కార్యక్రమం. సబ్ డివిజినల్ మెజిస్టేట్ అనుమతి ఇచ్చారు. అధికారులే భద్రతా ఏర్పాట్లు *మిగతా2లో..*

## వినూత్నంగా ఆలోచించండి

**ప్రజలకు జవాబుదారీగా ఉండాలి**

**తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దాలి**

**వారానికో రోజు క్షేత్ర స్థాయి పర్యటన**

**నెలకోసారి జిల్లా అధికారులతో సమీక్ష**

**ఐఏఎస్ అధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం**



**హైదరాబాద్,జూలై2(నిఘా న్యూస్):** ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఐఏఎస్ అధికారులందరూ విధిగా తమ పరిధిలోని శాఖలు, విభాగాలపై పట్టు సాధించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రజా పాలనను అందించేందుకు అందరూ బాధ్యతగా పని *మిగతా2లో..*

## డబ్బులు పంచినంత మాత్రాన అధికారం రాదు

**అభివృద్ధిని సైతం ప్రజలు గమనిస్తున్నారు**

**స్పష్టమైన వైఖరి లేని కారణంగానే జగన్ ఓటమి**

**సిపిఐ నేత నారాయణ**



**విశాఖపట్టణం జూలై 2(నిఘా న్యూస్):** అసెంబ్లీలో సభ్యుల సంఖ్యను బట్టి ప్రతిపక్ష హెూదా ఉంటుందని అంతే తప్ప ఓట్లశాతం బట్టి ఉండదని సిపిఐ నేత నారాయణ స్పష్టం చేశారు. కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే ఇస్తే సరిపోదని అభివృద్ధి కూడా కావాలని నారాయణ అన్నారు. కేవలం *మిగతా2లో..*

## ఫ్రెండ్లీ పోలీసింగ్ నేరగాళ్ల కోసం కాదు

**సినిమా థియేటర్లలో నేరాలపై ప్రచారం చేయాలి**

**టీవీ చానళ్లు సామాజిక బాధ్యతను పంచుకోవాలి**

**సిఎం రేవంత్ రెడ్డి పిలుపు**




**హైదరాబాద్ జూలై 2(నిఘా న్యూస్):** రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకు మాత్రమే.. నేరగాళ్లకు కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపడం తమ ప్రభుత్వం బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరోకు సంబంధించి 27 ఫోర్ వీలర్స్ *మిగతా2లో..*

## ఏపీలో కలెక్టర్ల బదిలీలు

**శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా స్వప్నిల్ దినకర్**




**అమరావతి జూలై 2(నిఘా న్యూస్):** రాష్ట్రంలో 11 మంది ఐఏఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం బదిలీ చేసింది. వివిధ జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించింది. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా స్వప్నిల్ దినకర్‌ను బదిలీ చేసింది. ఇక పార్వతీపురం జిల్లా కలెక్టర్‌గా ఏ శ్యామ్ ప్రసాద్‌ని నియమించింది. అనకాపల్లి జిల్లా కలెక్టర్‌గా కె. విజయ, కోనసీమ జిల్లా కలెక్టర్‌గా మహేష్ కుమార్ , పల్నాడు జిల్లా కలెక్టర్‌గా పి. అరుణ్ బాబు, నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా ఆనంద్, తిరుపతి *మిగతా2లో..*

## జూలై ఎనిమిదిన వైఎస్ జయంతి

**తెలంగాణ సిఎం రేవంత్, డిప్యూటి సిఎం భట్టికి ఆహ్వానం**

**నేరుగా కలసి ఆహ్వానం అందించిన పిసిసి చీఫ్ షర్మిల**



**హైదరాబాద్ జూలై 2(నిఘా న్యూస్):** దివంతగ వైఎస్ జయంత్యుత్సవాలకు హాజు కావాలని ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ షర్మిల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలతో సమావేశం అయ్యారు. జూలై ఎనిమిదో తేదీన వైఎస్ 75వ జయంతిని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు విజయవాడలో భారీ ఏర్పాట్లు చేసుకుటున్నారు. ఈ కార్యక్రమానికి *మిగతా2లో..*

## ఎమ్మెల్సీ స్థానాలకు 12న ఎన్నికలు

**రామచంద్రయ్య, హరిప్రసాద్ నామినేషన్లు**

02



## ఆయనలా ఎవరూ ప్రవర్తించరాదు

**రాహుల్ ప్రసంగం తీరు దారుణం**

**ఎన్‌డిఎ ఎంపిలకు ప్రధాని మోడీ ఉద్బోధ**



*న్యూఢిల్లీ జూలై 2(నిఘా న్యూస్):* కాంగ్రెస్సేతర నేత వరుసగా మూడోసారి ప్రధాని కావడాన్ని హస్తం పార్టీ జీర్ణించుకోలేకపోతోందని నరేంద్ర మోదీ విమర్శించారు. ప్రతిపక్ష నేత హెూదాలో ఉండి రాహుల్ గాంధీ సభలో అవమానకర ప్రసంగం చేశారని దుయ్యబట్టారు. ఆయనలా ఎవరూ ప్రవర్తించొద్దని ఎన్డీయే ఎంపీలంతా పార్లమెంటరీ విధి విధానాలను తప్పనిసరిగా పాటించాలని ప్రధాని సూచించారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం *మిగతా2లో..*

## ములుగు జిల్లా... పేరు మార్పునకు కసరత్తు..!

**నేడు ప్రజాభిప్రాయ సేకరణకు రంగం సిద్ధం**

**సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లాగా నామకరణం**




*ములుగు జూలై 2(నిఘా న్యూస్):* ములు జిల్లా పేరు మార్పుకు కసరత్తు మొదలైంది. ఆ జిల్లాను సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మారుస్తూ జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. అభ్యంతరాల స్వీకరణకు బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. తాజాగా ములుగు *మిగతా2లో..*

## రాహుల్ వ్యాఖ్యలను తొలగించిన స్పీకర్

**దుమారం లేపిన రాహుల్ ప్రసంగం**



*న్యూఢిల్లీ జూలై 2(నిఘా న్యూస్):* రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో సోమవారం చేసిన ప్రసంగం తీవ్ర దుమారానికి కారణమైంది. దీంతో స్పీకర్ ఆయన ప్రంగంలోని పలు వ్యాఖ్యలను తొలించాలని ఆదేశించారు. తన ప్రసంగంలో *మిగతా2లో..*

# రాహుల్ గాంధీవి... పిల్ల చేష్టలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వాల పాలనలో రూపాయిలో యాభై పైసలు అవినీతి జరిగేది. గతంలో గ్యాస్ కనెక్షన్ల కోసం ఎంపీల చుట్టూ తిరగాల్సిన పని ఉండేది. రేషన్ బియ్యం దొరకడం కష్టంగా ఉండేది. వీటన్నిటితో ప్రజలు విసుగెత్తిపోయారు. మమ్మల్ని ఎన్నుకున్న తర్వాతే మార్పు మొదలైంది. ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని ప్రధాని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో దేశ ప్రజలంతా పరిపక్వతతో తీర్పునిచ్చారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. వరుసగా మూడోసారి తాము అధికారంలోకి రావడంతో కొందరు తీవ్ర మనస్తాపానికి గురయ్యారని కాంగ్రెస్‌కు పరోక్షంగా చురకలంటించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా ప్రధాని మోదీ మంగళవారం లోక్‌సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా విపక్షాలపై విరుచుకు పడ్డారు. అయితే మోడీ ప్రసంగిస్తున్నంత సేపు విపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ ఆటంకపరిచే యత్నాలు కొనసాగించారు. ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా విపక్షాలు ఆందోళనకు దిగాయి. నీట్ పేపర్ లీకేజ్, మణిపూర్



అంశాలపై చర్చించాలని డిమాండ్ చేస్తూ గట్టిగట్టిగా నినాదాలు చేశాయి. దీంతో స్పీకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని ప్రసంగాన్ని అడ్డుకోవడం సబబు కాదన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. సభను తప్పుదోవ పట్టించొద్దని అన్నారు. అయినప్పటికీ వారు వినిపించుకోలేదు. ప్రధాని మాట్లాడుతున్నంత సేపు 'మణిపూర్ మణిపూర్' అంటూ నినాదాలు చేశారు. వారి నిరసన మధ్యే ప్రధాని ప్రసంగాన్ని కొనసాగించారు. అయినా మోడీ వారి నిరసనలు లెక్క చేయకుండా తాను చెప్పదల్చుకున్నది చెప్పారు. ఈ క్రమంలో విపక్ష నేత రాహుల్, అఖిలేశ్ యాదవ్‌లు చిద్విలాసంగా కనిపించారు. ప్రధాని తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఎన్ని అబద్దాలు చెప్పినా లోక్‌సభ ఎన్నికల్లో విపక్షాలకు మళ్లీ ఘోర ఓటమి తప్పలేదని, వారి బాధను అర్థం చేసుకోగలనని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలోనే కూర్చోవాలని ప్రజలు మరోసారి తీర్పునిచ్చారు. వరుసగా మూడుసార్లు ఆ పార్టీ 100 మార్క్ దాటలేదు. ఇన్నిసార్లు ఓడినా వారిలో ఎలాంటి మార్పు రాలేదు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో ప్రతిపక్ష నేతలకు అర్థం కావట్లేదు. 99 సీట్లు వచ్చాయని కాంగ్రెస్ నేతలు మిఠాయిలు పంచుకుంటున్నారు. కాంగ్రెస్‌కు వందకు 99 సీట్లు రాలేదు. 543లో 99 వచ్చాయి. వారి స్ట్రయిక్ రేట్ 26 శాతం మాత్రమే. ప్రజా తీర్పును వారు ఇకనైనా గౌరవించాలని మోదీ హితవు పలికారు. వికసిత్ భారత్ లక్ష్యంగా రాష్ట్రపతి మార్గదర్శనం చేశారు. రాష్ట్రపతి ప్రసంగంపై పలువురు సభ్యులు అభిప్రాయాలు చెప్పారు. సభ గౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదే. పదేళ్లలో అవినీతి రహిత పాలన అందించాం. అది చూసే ప్రజలు మరోసారి మాకు అవకాశమిచ్చారు. గత పదేళ్లలో ప్రపంచ దేశాల్లో దేశ ప్రతిష్ఠ మరింత పెరిగింది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. భారత్ ప్రథమ్ అనే మా విధానాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. ఏ కార్యక్రమం చేపట్టినా భారత్ ప్రథమ్ కేంద్రంగానే తీసుకుంటున్నాం. మా పథకాలన్నీ అట్టడుగు వర్గాలకు చేరాలనేదే మా విధానం అని ప్రధాని తెలిపారు. అక్కడ రాళ్ల దాడులు తగ్గాయి. గతంలో దోషులు చట్టం నుంచి తప్పించుకునేవారు. 2014 తర్వాత దోషుల ఇళ్ల వద్ద కూడా బుల్లెట్ల వర్షం కురిసింది. మేం వచ్చాకే తుప్పుపట్టిన చట్టాలను రద్దు చేశామని మోదీ గుర్తుచేశారు.

## నీట్ దోషులను వదిలేది లేదు

(మొదటిపేజీ తరువాయి)

హామీనిచ్చారు. నీట్ అక్రమాలపై విచారణ జరపాలని విద్యాశాఖ కోరడంతో సీబీఐ రంగంలోకి దిగింది. నీట్ పరీక్షకు సంబంధించి బీహార్ సహా రాజస్థాన్, గుజరాత్‌లో సీబీఐ అధికారులు కేసు నమోదు చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. జార్ఖండ్ హజారిబాగ్ ఓయాసిస్ స్కూల్‌లో అక్రమాలకు పాల్పడ్డారని గుర్తించారు. తప్పు చేసిన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌ను అరెస్ట్ చేశారు. గుజరాత్ గోధారా స్కూల్‌కు చెందిన ఓనర్ జే జలరాం, జర్నలిస్ట్‌ను అదుపులోకి తీసుకున్నారు. పరీక్షలో సాయం చేస్తామని జలరాం స్కూల్ ఓనర్ అభ్యర్థుల నుంచి రూ.10 లక్షలు డిమాండ్ చేశారని సీబీఐ అధికారులు వివరించారు. నీట్ పరీక్షలో తన కుమారుడు పాస్ అయ్యేందుకు ప్రయాగ్ రాజ్ నైనికి చెందిన డాక్టర్ రూ.4 లక్షలు ఇచ్చారని సీబీఐ అధికారులు గుర్తించారు. కుమారుడితో సహా వైద్యుడు పరారీలో ఉన్నారు.

## డబ్బులు పంచినంత మాత్రాన అధికారం రాదు

(మొదటిపేజీ తరువాయి)

డబ్బులు పందేరంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయక పోవడం వల్లనే వైసీపీకి 11 స్థానాలు వచ్చాయన్నారు. ఈ మేరకు వైసీపీ అధినేత జగన్‌పై సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో స్పష్టమైన వైఖరి అవసరమని ఈ విషయాన్ని జగన్ తెలుసుకోలేక పోయారన్నారు. జగన్ న్యూట్రల్ స్టాండ్ తీసుకోవడం వల్లే వైసీపీ తీవ్రంగా నష్టపోయిందన్నారు. బీజేపీతో ఉంటే ఉన్నామని లేకపోతే లేమని జగన్ గట్టిగా చెప్పలేక పోయారన్నారు. న్యూట్రల్ స్టాండ్ వలన జగనే కాదని, కేసీఆర్, నవీన్ పట్నాయక్ కూడా తీవ్రంగా నష్టపోయారన్నారు. బీజేపీతో కలిసి వెళ్లాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్ నిర్ణయం తీసుకున్నారని.. అది వాళ్ల వరకూ కరెక్టేనని నారాయణ అన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై సవిరీక్ష నిర్వహించామన్నారు. జగన్ హయాంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందన్నారు. రుషికొండ భవనాలు నిర్మించేటప్పుడు ప్రతిపక్ష నేతలను అక్కడకు జగన్ సర్కార్ వెళ్లనీయలేదన్నారు. ఈ భవనాల్ని కూటమి ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించాలని నారాయణ తెలిపారు. కూటమిలో పవన్ కళ్యాణ్ డైనమిక్ పాత్ర పోషించారన్నారు. పవన్‌కి మంచి సినిమా పాపులారిటీ ఉందని, అది ఎన్నికల్లో ప్లస్ అయిందన్నారు. అందుకే పోటీ చేసిన అన్నిచోట్ల జనసేన గెలిచిందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలనివ్వబోనని పవన్ ముందే చెప్పారని, అదే నిజం చేశారని అన్నారు.

## ఏపీలో కలెక్టర్ల బదిలీలు

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్‌గా డి. వెంకటేశ్వర్, అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకురి శ్రీధర్, కడప జిల్లా కలెక్టర్‌గా తోలేటీ శివశంకర్, సత్యసాయి జిల్లా కలెక్టర్‌గా చేతన్, నంద్యాల జిల్లా కలెక్టర్ బి. రాజకుమారి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌గా హరేందిరా ప్రసాద్‌ను నియమించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఈ రోజు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు రాష్ట్రంలోని నలుగురు సీనియర్ ఐపీఎస్‌లను ఇటీవల బదిలీ చేసింది. ఆ కొద్ది రోజులకే పలువురు ఐఏఎస్ అధికారులను సైతం ఏపీ ప్రభుత్వం బదిలీ చేయడం గమనార్హం. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఇటీవల కొలువు తీరింది. ఆ క్రమంలో సుపరిపాలన చర్యలకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో పలువురు ఉన్నతాధికారులను బదిలీ చేస్తున్న విషయం విదితమే.

## ఆయనలా ఎవరూ ప్రవర్తించరాదు

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం జరిగింది. ఈసందర్భంగా అధికార పక్ష ఎంపీలకు ప్రధాని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా కొత్తగా ఎన్నికైన సభ్యులు నిబంధనల విషయంలో సీనియర్లను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈసందర్భం గా కాంగ్రెస్, రాహుల్‌గాంధీపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. సమావేశంలో మోదీ ప్రసంగం వివరాలను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు వెల్లడించారు. సోమవారం పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత ప్రవర్తించిన తీరు అమర్యాదకరం. స్పీకర్ స్థానాన్ని ఆయన అవమా నించారు. ఆయనలా ఎన్డీయే సభ్యులెవరూ ప్రవర్తించొద్దు. కొన్ని దశాబ్దాల పాటు ప్రధాని కుర్చీని ఓ కుటుంబం తన గుప్పిట్లో ఉంచుకుంది. కానీ మా ప్రభుత్వం దేశ నేతలందరికీ సమాన గౌరవం ఇస్తుంది. పార్టీలకు అతీతంగా దేశంలోని ప్రతీ ఎంపీ తమ కుటుంబసభ్యులతో కలిసి ప్రధానమంత్రి సంగ్ర హాలయ్ (గతంలోని నెహ్రూ మ్యూజియం)ను సందర్శించాలి. అందులో మాజీ ప్రధాని నెహ్రూ నుంచి మోదీ వరకు ప్రధానుల ప్రయాణాన్ని అందం గా ప్రదర్శించారు. వారి జీవిత విశేషాలను మనమంతా తెలుసుకోవాలని ప్రధాని ఎంపీలకు సూచించినట్లు రిజిజు తెలిపారు. ఎంపీలు తాము మాట్లాడాలనుకున్న అంశంపై ముందుగానే అధ్యయనం చేయాలని మోదీ తెలిపారు. మీడియా ముందు అనవసర వ్యాఖ్యలు చేయొద్దని హెచ్చరించారు. సొంత నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ చేరువగా ఉండాలని, దేశ సేవకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని సూచనలు చేశారు.

# వినూత్నంగా ఆలోచించండి

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని దిశా నిర్దేశర చేశారు. అందరూ కలిసికట్టుగా పని చేసి ప్రజలకు సుపరిపాలనను అందించి తీరాలని చెప్పారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని అన్నారు. తమ శాఖల పని తీరును మెరుగుపరిచేందుకు అవసరమైన ప్రక్షాళన చేసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. ఒక్కో అధికారి ఒక్కో ఫ్లాగ్ షిప్ ఐడియాను రెండు వారాల్లో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు పలువురు ముఖ్యమంత్రులతో పని చేసిన అనుభవమున్న అధికారులు ఇప్పటికీ కీలక విభాగాల్లో ఉన్నారని, ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వ ప్రాధాన్యాతలను గుర్తించి అధికారులు తమ పనితీరును చాటుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు మేలు జరిగే పనులు చేయాలనే సంకల్పంతో విధులు నిర్వహించాలని, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని కోరారు. సచివాలయంలో మంగళవారం అన్ని విభాగాల కార్యదర్శులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేమయ్యారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈ సమీక్షలో పాల్గొన్నారు. మొత్తం 29 విభాగాలకు చెందిన ఐఏఎస్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అధికారులందరూ ఏకతాటిపై పని చేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. సచివాలయం నుంచి క్షేత్రస్థాయి వరకు అందరూ తమ విభాగాలపై పట్టు సాధించాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో అయిదు గ్యారంటీలను అమలు చేసిందని సీఎం చెప్పారు. తర్వాత వంద రోజులు ఎన్నికల కోడ్ కారణంగా ప్రభుత్వ కార్యక్రమాలు, పనులు నిలిచిపోయాయని, ఇకపై అధికారులు విధిగా పరిపాలనపైనే దృష్టిసారించాలని ఆదేశించారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని అన్నారు. తమ శాఖల పని తీరును మెరుగుపరిచేందుకు అవసరమైతే అధికారులు, సిబ్బంది ప్రక్షాళన చేసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలను ఎప్పటికప్పుడు నేరుగా సీఎంవోతో పంచుకోవాలని సూచించారు. ఒక్కో అధికారి ఒక్కో ఎలాగ్ షిప్ ఐడియాను రెండు వారాల్లో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. ప్రజలకు సుపరిపాలనను అందించేందుకు అధికారులు క్రమశిక్షణ పాటించాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి ప్రజా ప్రయోజనాలకు ప్రాదాన్యమివ్వాలని సీఎం చెప్పారు. వేళాపాళలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి రోజు టైమ్ ప్రకారం సెక్రేటేరియట్లో అందుబాటులో ఉండాలని కోరారు. కేవలం ఆఫీసులకు పరిమితం కాకుండా తమ విభాగం పనితీరును పర్యవేక్షించేందుకు వారానికి ఒక రోజు విధిగా జిల్లాలకు క్షేత్ర పర్యటనకు వెళ్లాలని ఆదేశించారు. నెలకోసారి అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, సంబంధిత విభాగం చేపట్టిన కార్యక్రమాలు, జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకోవాలని సూచించారు. చాలా జిల్లాల్లో కలెక్టర్లు ఆఫీసులు దాటడం లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.

# ఫ్రెండ్లీ పోలీసింగ్ నేరగాళ్ల కోసం కాదు

(మొదటిపేజీ తరువాయి)

40 బైక్స్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు 14 ఫోర్ వీలర్స్, 30 బైక్‌లను ప్రభుత్వం అందజేసింది. ఈ కొత్త వాహనాలను సీఎం రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ చదువుకున్నవారు కూడా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్నారని, సైబర్ నేరగాళ్ల ఫిర్యాదుకు 1930 టోల్ ఫ్రీనంబర్ ఏర్పాటు చేశామని, నేరగాళ్ల నుంచి సైబర్ క్రైమ్ పోలీసులు రూ.31 కోట్లు రాబట్టారని, కొత్త నేర న్యాయ చట్టాలపై కూడా పోలీసులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని, హత్య, అత్యాచారం కన్నా ఈ కాలంలో సైబర్ నేరాలే పెద్దవిగా మారాయన్నారు. మధ్య తరగతి, పేదలే సైబర్ నేరాలకు గురవుతున్నారని, విద్యార్థులు ఎక్కువగా గంజాయికి బానిసలుగా మారుతున్నారని, సమర్థత ప్రదర్శించిన అధికారులకు పదోన్నతులు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిది అని, మనం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య డ్రగ్స్, సైబర్ నేరాలు అని, డ్రగ్స్ నేరగాళ్లు తెలంగాణ నేలపై అడుగు పెట్టాలంటే భయపడాలని రేవంత్‌రెడ్డి తెలిపారు. చిరంజీవి ముందుకొచ్చి డ్రగ్స్ కు వ్యతిరేకంగా అవగాహన వీడియో ఇచ్చారని, డ్రగ్స్‌పై పోరాడుతున్న చిరంజీవిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని రేవంత్ ప్రశంసించారు. సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత సినీ పరిశ్రమపై ఉందని, టికెట్లు ధరలు పెంచాలని సినీ పెద్దలు తమ దగ్గరకు వస్తున్నారన్నారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్‌పై సినీ పరిశ్రమ అవగాహన కల్పించడం లేదన్నారు. పోలీస్ వ్యవస్థకు కావాల్సిన నిధులు, అధికారులను కేటాయించామని తెలిపారు. ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య సైబర్ క్రైమ్ నేరాలను ఎదుర్కోవడంలో రాష్ట్రంలో సైబర్ క్రైం టీమ్ సమర్థవంతంగా



పని చేస్తోందన్నారు. వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. డ్రగ్స్ మహమ్మారితో కుటుంబం, వ్యవస్థ నాశనమవుతాయి. దురదృష్టవశాత్తు గల్లీ గల్లీలో డ్రగ్స్ వాడకం విచ్చలవిడిగా పెరిగింది. ఈ క్రమంలో డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించాం. గంజాయి మత్తులో నేరాలు జరుగుతున్నాయి. చిన్నారులపై దాష్టీకం జరుగుతున్న ఘటనలకు కారణం మాదకద్రవ్యాలే. తెలంగాణ యువకులు డ్రగ్స్‌కు బానిసలు కాకుండా సమస్యలపై పోరాటం చేసే సమర్థులుగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నియంత్రణలో సమర్థవంతంగా పనిచేసినవారికి పదోన్నతి కల్పిస్తాం. ఇందుకు సంబంధించి శాసనసభలో చర్చించి చట్టాన్ని రూపొందిస్తాం. మీడియా.. రాజకీయ వివాదాలపై కాకుండా సమాజంలో సమస్యలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. ఇలాంటి కార్యక్రమాలపై ప్రజలకు వివరించాల్సిన బాధ్యత విరీడియాపై ఉంది అని రేవంత్ పేర్కొన్నారు. ఇదే సందర్భంలో తెలుగు చలన చిత్ర పరిశ్రమకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్రీ షరతులు విధించారు. సైబర్ క్రైమ్ , డ్రగ్స్ పై సినిమాల్లో అవగాహన కల్పించాలన్నారు. వందల కోట్ల బ్జడెట్ సినిమా అయినా సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై సినిమాకు ముందు ప్రదర్శించాలన్నారు. సినిమా టికెట్లు పెంచాలని ప్రభుత్వం దగ్గరకు వస్తున్నారని కానీ వీటిపై అవగాహన కల్పించడం లేదని ముఖ్యమంత్రి తెలిపారు. డ్రగ్స్, సైబర్ నేరాలపై సినిమాకు ముందు కానీ సినిమా తరువాత అయిన మూడు నిమిషాల వీడియోతో అవగాహన కల్పించాలని, అలా కల్పించకపోతే వారి సినిమాలకు టికెట్లు పెంచే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. అలాంటి నిర్మాతలకు, డైరెక్టర్‌లకు, తారాగణంకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు ఉండవని తేల్చిచెప్పేశారు. సినిమా థియేటర్ల యాజమాన్యాలు కూడా సహకరించాలని కోరారు. డ్రగ్స్, సైబర్ నేరాలపై థియేటర్లలో ప్రసారం చేయకపోతే అలాంటి థియేటర్లకు అనుమతి లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. టీవీ ఛానల్లు కూడా ఇలాంటి నేరాలపై అవగాహనకు సంబంధించిన ప్రకటనలు ప్రసారం చేయాలన్నారు. థియేటర్లలో డ్రగ్స్ నియంత్రణ కోసం ఉచితంగా వీడియో ప్రదర్శించాలని కోరారు. డ్రగ్స్ నిర్మూలనను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని డ్రగ్స్ నియంత్రణ కోసం చిరంజీవి వీడియో సందేశం పంపారని గుర్తుచేశారు. దేశంలోని యువత డ్రగ్స్ బారిన పడొద్దని అవగాహన కార్యక్రమంలో భాగమైనందుకు మెగాస్టార్ చిరంజీవిని అభినందిస్తున్నానని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణకు అలాంటి వాళ్లు చాలా మంది ముందుకు రావాలని సమాజం నుంచి ఎంతో తీసుకుంటున్న సినిమా వాళ్లు, కొంతైనా తిరిగి ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్ సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయని వాటి నియంత్రణకు కృషిచేయాలని కోరారు.

# ఎమ్మెల్సీ స్థానాలకు 12న ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల్ని ఆహ్వానిస్తున్నారు. రాహుల్ గాంధీ కూడా వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎంలను కూడా షర్మిల ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కలను కలిసి షర్మిల ఆహ్వానించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డితో ప్రత్యేక అనుబంధం ఉన్న వారినందర్నీ ఆహ్వానిస్తున్నారు. తెలంగాణలో షర్మిల సొంత పార్టీ పెట్టుకున్న సమయంలో కూడా వైఎస్ జయంతిని భారీగా నిర్వహించారు. కానీ అతి తక్కువ మంది మాత్రమే హాజరయ్యారు. అప్పట్లో షర్మిల వేరే పార్టీ పెట్టుకోవడమే దీనికి కారణం. ఈసారి పెద్ద ఎత్తున తెలంగాణలోని వైఎస్ ఆత్మీయులు విజయవాడలో జరగబోయే వైఎస్ జయంతి వేడుకల్లో పాల్గొనే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి పాల్గొంటారా లేదా అన్నదానిపై అధికారిక ప్రకటన త్వరలో వచ్చే అవకాశం ఉంది. భట్టి విక్రమార్క ఇప్పటికీ వైఎస్ ఫోటోను తన ఇంట్లో ఉంచుకుంటారు. రాజకీయంగా ఏ కార్యక్రమం చేపట్టినా ఆయనకు దండం పెట్టుకునే బయలుదేరుతారు. తెలంగాణలో అనేక మంది సీనియర్ నేతలకు వైఎస్ తో కలిసి పని చేశారు. ఈ క్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు లాంటి వారు కూడా వైఎస్ విధేయులే. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇమేజ్‌ను కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో వినియోగించు కునేందుకు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకునే అవకాశం ఉంది. వైసీపీలోని వైఎస్ ఆత్యంత ఆత్మీయుల కు కూడా ఆహ్వానాలు పంపుతున్నట్లుగా తెలుస్తోంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి అసలైన వారసురాలిగా ప్రజల్లో గుర్తింపు పొందేందుకు షర్మిల ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో వైఎస్ జయంతిని ఘనంగా నిర్వహించడాన్ని టాస్క్ గా తీసుకున్నారు. అదే సమయంలో వైసీపీ నేతలు వైఎస్ జయంతి కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయడం లేదు.



ఓటమి భారంలో ఉన్నవారు.. వైఎస్ జయంతి వేడుకలు నిర్వహించే పరిస్థితుల్లో లేరు. అయితే ఇప్పుడు షర్మిల ఘనంగా వైఎస్ జయంతిని వ్యూహాత్మకంగా నిర్వహిస్తున్నందున తాము పట్టించుకోక పోతే వైఎస్ అభిమానులంతా కాంగ్రెస్ వైపు వెళ్లిపోతారన్న ఆందోళన వైసీపీలో వ్యక్తమవుతోంది. అందుకే తమ పార్టీ నేతల్ని వైఎస్ జయంతి కార్యక్రమానికి వెళ్లకుండా చేయాలని అనుకుంటున్నారు. కానీ కొంత మంది నేతలు మాత్రం కాంగ్రెస్ వైపు చూస్తున్నారని వారు వెళ్లే అవకాశం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సోనియా గాంధీ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ , జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, ఇతర పెద్దలతో పాటు ఏపి, తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల నాయకులు, ప్రముఖులు హాజరు కానున్నారు. ఇప్పటికే తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సహా పలువురు మంత్రులను షర్మిల ఆహ్వానించారు. పార్టీలకు రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమానికి వైఎస్ అభిమానులు హాజరై మహానేత జ్ఞాపకాలను స్మరించుకోవాలని వైఎస్సార్ ఎంతో కష్టపడిన పార్టీకి అధ్యక్షురాలిగా ఉండటం ఆయన బిడ్డగా తనకు ఎంతో గొప్పవరమని వైఎస్ షర్మిల అన్నారు.

## ములుగు జిల్లా... పేరు మార్పునకు కసరత్తు..!

(మొదటిపేజీ తరువాయి)

నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి సీతక్క ఒక అడుగు ముందుకు వేశారు. ములుగును సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మంత్రి చొరవ ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ దినకర్ పేరు మార్పుకు చర్యలు మొదలు పెట్టారు. సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మారుస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 3వ తేదీ బుధవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే గ్రామ సభలలో వారి అభ్యంతరాలు, సూచనలు తెలియపర్చవచ్చని సూచించారు. హిందీ, ఇంగ్లీష్ తెలుగు మూడు భాషలలో వారి అభ్యంతరాలు తెలియపరచాలి సూచించారు. జిల్లాల విభజన సమయం లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి అనేక పోరాటాల ఫలితంగా ములుగు జిల్లా ఏర్పడింది. 9 మండలాలతో కూడిన ఈ అడవుల జిల్లా ఓ చారిత్రక జిల్లాగా ఏర్పడింది. ఆరంభం నుండి ఈ జిల్లాను సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఏర్పాటు చేయాలని అనేక వినతులు ప్రభుత్వం దృష్టికి వెళ్లాయి. కానీ పేరు మార్పు ప్రతిపాదన ఆచరణకు నోచుకోలేదు. ఈ క్రమంలో బుధవారం గ్రామసభ అనంతరం ఈ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారు. గెజిట్‌లో ములుగుకు జిల్లా సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఆమోదముద్ర లభిస్తుంది. మేడారం సమ్మక్క సారక్క దేవతలు కొలువుదిరిన ఈ జిల్లాలో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. పర్యాటక కేంద్రంగా కూడా విరాజిల్లుతుంది. యూనేస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం కూడా ఈ జిల్లాలోనే ఉంది. సమ్మక్క సారక్క దేవతల పేరు చెప్పగానే ములుగు జిల్లా గుర్తుకొస్తుంది. కాబట్టి సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఈ జిల్లా పేరును మార్చాలని స్థానిక ప్రజలు అనేకమార్లు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక మంత్రి సీతక్క చొరవతో ఎట్టకేలకు ఆ కల నెరవేర బోతుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## రాహుల్ వ్యాఖ్యలను తొలగించిన స్పీకర్

(మొదటిపేజీ తరువాయి)

రాహుల్ కేంద ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. వివిధ మతాలకు సంబంధించిన అంశాలను ఆయన సభలో ప్రస్తావించారు. రాహుల్ గాంధీ ప్రసంగంపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మరోవైపు రాహుల్ వ్యాఖ్యలను దేశవ్యాప్తంగా బీజేపీ నేతలు ఖండించారు. హిందువులను అవమానించేలా రాహుల్ మాట్లాడారని ఆరోపించారు. తక్షణమే రాహుల్ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే రాహుల్ వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను బీజేపీ సభ్యులు కోరారు. దీంతో రాహుల్‌పై లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా చర్యలు తీసుకున్నారు. రాహుల్ గాంధీ ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించినట్లు లోక్‌సభ సెక్రటేరియట్ పేర్కొంది. లోక్ సభ స్పీకర్ ఆదేశాలతోనే రాహుల్ ప్రసంగంలో కొన్ని కామెంట్లు తొలగించామన్నారు. హిందూమతాన్ని ఉద్దేశించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్లయతో పాటు బీజేపీ, ఆర్ఎస్ఎస్, మోదీ, అగ్నివీర్, నీట్ పరీక్షల్లో అక్రమాలపై రాహుల్ చేసిన కొన్ని వ్యాఖ్యలను తొలగిస్తున్నట్లు లోక్‌సభ సచివాలయం తెలిపింది. జై సంవిధాన్ అంటూ చర్చను ప్రారంభించిన రాహుల్ గాంధీ గంట 40 నిమిషాల పాటు లోక్‌సభలో ప్రసంగించారు. ప్రతిపక్ష నేత ప్రసంగంపై పదేపదే పలువురు కేంద్రమంత్రులు, బీజేపీ ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్దధాని మోదీ కూడా రెండు సార్లు జోక్యం చేసుకుని రాహుల్ వ్యాఖ్యలను ఖండించారు. తాను ప్రసంగిస్తున్న వేళ రాహుల్ సభలో కొన్ని మతపరమైన ఫొటోలను రాహుల్ చూపించారు. దీనిపై అధికారపక్షం నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. సభలో ఇలాంటి మతపరమైన ఫొటోల ప్రదర్శనకు నిబంధనలు అంగీకరించవని స్పీకర్ ఓం బిర్లా సూచించారు. చివరకు బీజేపీ ఎంపీల ఫిర్యాదుతో స్పీకర్ రాహుల్ ప్రసంగంలో కొన్ని వ్యాఖ్యలు తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## జూలై ఎనిమిదిన వైఎస్ జయంతి

**హైదరాబాద్ జూలై 2(నిఘా న్యూస్):** దివంతగ వైఎస్ జయంత్యుత్సవాలకు హాజు కావాలని ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ షర్మిల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలతో సమావేశం అయ్యారు. జూలై ఎనిమిదో తేదీన వైఎస్ 75వ జయంతిని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు విజయవాడలో భారీ ఏర్పాట్లు చేసుకుటున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల్ని ఆహ్వానిస్తున్నారు. రాహుల్ గాంధీ కూడా వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎంలను కూడా షర్మిల ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కలను కలిసి షర్మిల ఆహ్వానించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డితో ప్రత్యేక అనుబంధం ఉన్న వారినందర్నీ ఆహ్వానిస్తున్నారు. తెలంగాణలో షర్మిల సొంత పార్టీ పెట్టుకున్న సమయంలో కూడా వైఎస్ జయంతిని భారీగా నిర్వహించారు. కానీ అతి తక్కువ మంది మాత్రమే హాజరయ్యారు. అప్పట్లో షర్మిల వేరే పార్టీ పెట్టుకోవడమే దీనికి కారణం. ఈసారి పెద్ద ఎత్తున తెలంగాణలోని వైఎస్ ఆత్మీయులు విజయవాడలో జరగబోయే వైఎస్ జయంతి వేడుకల్లో పాల్గొనే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి పాల్గొంటారా లేదా అన్నదానిపై అధికారిక ప్రకటన త్వరలో వచ్చే అవకాశం ఉంది. భట్టి విక్రమార్క ఇప్పటికీ వైఎస్ ఫోటోను తన ఇంట్లో ఉంచుకుంటారు.

## హాథ్రస్ సత్సంగ్‌లో 116 మంది మృతి

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. కానీ, మిగతా ఏర్పాట్లను నిర్వాహకులే చేసుకున్నారు. క్షతగాత్రులు, మృతుల కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలపైనే దృష్టిసారించాం అని తెలిపారు. దీనికితోడు ఎటా జిల్లాకు చెందిన 27మంది మృతి చెందినట్లు అక్కడి అధికారులు ధ్రువీకరించారు. ఇప్పటివరకు పలు మృతదేహాలను పోస్టుమార్టం కోసం తీసుకువచ్చారు. గాయపడిన వారికి చికిత్స అందుతోంది. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడవుతాయని ఇటా చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఉమేశ్ త్రిపాఠి విరీడియాకు వెల్లడించారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ విషాదంపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే ఘటనా స్థలం వద్దకు వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొనాలని అధికారులను ఆదేశించారు. హాథ్రస్ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తదితరులు విచారం వ్యక్తం చేశారు.

## ఆర్టీసీలో పోస్టుల భర్తీకి అనుమతి

(మొదటిపేజీ తరువాయి)

పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ 3035 పోస్టుల్లో 2000 డ్రైవర్, 743 శ్రామిక్, 114 డిప్యూటీ సూపరింటెండెంట్(మెకానిక్), 84 డిప్యూటీ సూపరింటెండెంట్(ట్రాఫిక్), 25 డిపో మేనేజర్/అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, 23 అసిస్టెంట్ ఇంజనీర్(సివిల్), 15 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్, 11 సెక్షన్ ఆఫీసర్(సివిల్), 7 మెడికల్ ఆఫీసర్(జనరల్), 7 మెడికల్ ఆఫీసర్(స్పెషలిస్ట్) కొలువులు ఉన్నాయి. ఆర్టీసీలో వివిధ కేటగిరిల్లో 3035 పోస్టులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంపై రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు టీజీఎస్‌ఆర్టీసీలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని, ప్రజా రవాణా వ్యవస్థకు పెద్ద పీట వేస్తూ తమ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేస్తోందని అన్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో పెరిగిన రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొత్త బస్సులను సంస్థ కొనుగోలు చేస్తోందని తెలిపారు. ఈ కొత్త బస్సులకు అనుగుణంగా నియమకాలు చేపడుతున్నట్లు వివరించారు. వీలైనంత త్వరగా 3035 పోస్టులను భర్తీ చేస్తామని స్పష్టం చేశారు.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ దంపతులు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసి లడ్డు ప్రసాదం అందజేశారు.

*-వేములవాడ, జులై 2 (నిఘా న్యూస్):*

## సిరిసిల్లలో వడ్డేపల్లి పర్యటన



**వేములవాడ, జూలై 2 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ఈ సందర్భంగా మర్యాద పూర్వకంగా కలసిన కుమ్మరి శంకర్, సంటి మహేష్ అనంతరం శాలువాతో సత్కరించి రాజరాజేశ్వర స్వామి ప్రసాదం అందించారు.

## ఉప్పల్ బోనాలకు ముందస్తు ఏర్పాట్లు



ఉప్పల్ జూలై 2(నిఘా న్యూస్): ఉప్పల్ లోని మహంకాళి ఆలయ ప్రాంతంలో ఒపెన్ డ్రైనేజీ, సీసీ రోడ్డు సమస్య తీవ్రంగా ఉంది. మంగళవారం కార్పొరేటర్ రజిత రెడ్డి ఉప్పల్ మహంకాళి దేవాలయం దగ్గర రూ 22.5లక్షలతో జరుగుతున్న సిసి రోడ్, పనులను పరిశీలించారు. సకాలంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. డ్రైనేజీ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టారు. డివిజన్ లోని మిగతా ఆలయాల వద్ద కూడా ఇదే తరహాలో సమస్యలు లేకుండా చర్యలు చేపట్టనున్నట్టుగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ వసంత బజార్ జగన్నాథ గౌడ్, మీనంపల్లి ఆండాలు సల్ల ప్రభాకర్ రెడ్డి పాలడుగు లక్ష్మణ్ మహంకాళి నరసింహ మహంకాళి సాయిలు తీగ విఠల్ మీనంపల్లి సురేష్, మీనంపల్లి లక్ష్మణ్, మాశెట్టి రాఘవేంద్ర, మంద సుమన్ రెడ్డి, పూజారి హనుమంతు, కన్నమైన బాలరాజ్ మీనంపల్లి హరి గౌడ్ ముదిగొండ రవి.శేఖర్. కన్నమైన నరేష్ తీగ గిరి.సాయి, హరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహం సమస్యల పరిష్కారానికి కృషి

### హాస్టల్ ను సందర్శించిన ఎమ్మెల్యే కాలేరు



**గోల్నాక, జూలై 2 (నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ గోవింద్ నగర్ లోని ప్రభుత్వ బీసీ హాస్టల్ (బాలుర)ను మంగళవారం అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సందర్శించారు. ప్రజావాహిని నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే హాస్టల్ ను తనిఖీ చేశారు. హాస్టల్లో అన్ని వసతులు ఉన్న అందులో ఉండాల్సిన అధికారులు, విద్యార్థులు లేకపోవడం దురదృష్టకరమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. దీనిపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులను హాస్టల్లో జాయిన్ అయ్యేలా చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమస్యను ప్రత్యేక దృష్టితో చూస్తున్నామని, అలాగే కలెక్టర్ కు విన్నవిస్తామని, తగిన చర్యలు త్వరితగతిన తీసుకోవాలని కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారి ఎస్.ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ వార్డెన్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులను సన్మానించిన లయన్స్ క్లబ్




**శేరిలింగంపల్లి, జూలై 2 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ వైద్య దినోత్సవం పురస్కరించుకొని శేరిలింగంపల్లి ప్రభుత్వ వైద్యశాలలో పలువురు వైద్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం వైద్య కేంద్రంలో శాలువా తో పాటు బోకే అందచేసి వైద్య వృత్తిలో చేసిన సేవలను లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మెన్ నందికంది కరుణాకర్ గౌడ్ కొనియాడారు. వైద్య రంగంలో సేవలు అందచేస్తున్న వైద్యులను సన్మానించుకోవడం ఆదృష్టంగా భావిస్తున్నట్లు లయన్ కరుణాకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ జోన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్, లయన్స్ క్లబ్ ఆఫ్ శేరిలింగంపల్లి ఆధ్యక్షుడు ప్రసాద్,కార్యదర్శి, లక్ష్మీనారాయణగౌడ్, ట్రెజరర్ గండి చెర్ల జనర్దన్ రెడ్డి అశోక్ గౌడ్, స్వర్ణ లత తదితరులు పాల్గొన్నారు.



**తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ని మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్వీ నాయకులు లింగాల మధు గౌడ్ ఎర్రవేల్లి వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.**

*-అడ్డగూడూర్, జూలై 2 (నిఘా న్యూస్):*

# ఇసుక సరఫరా లేక పస్తులు ఉంటున్న కార్మికులు

- **నీటి ప్రవాహం పెరిగితే ఇసుక సరఫరా కష్టమే**
- **పెండింగ్ లో ఉన్న నలభై వేల క్లెయిమ్స్ కు నిధులు కేటాయించాలి**
- **భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి**



**టెక్కలి, జూలై 2 (నిఘా న్యూస్):** భవన నిర్మాణ రంగ పనులకు అవసరమైన ఇసుకను తక్షణమే సరఫరా చేసి కార్మికులను ఆదుకోవాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు ప్రభుత్వానికి కోరారు. మంగళవారం టెక్కలి మండలం తొలుసూరుపల్లి రోడ్డు పూర్ణ కళ్యాణ మండపం ఆవరణలో గల సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు.గత అయిదేళ్లుగా ప్రభుత్వం సృష్టించిన కృత్రిమ ఇసుక కొరత వలన కార్మికులు పనులు లేక పస్తులతో జీవిస్తున్న పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రి అచ్చన్నాయుడు,కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తక్షణమే చొర తీసుకొని ఇసుక సరఫరా చేయాలని కోరారు.వర్షాలు కురిస్తే నదుల్లో నీటి ప్రవాహం పెరిగి ఇసుక సరఫరాకు ఆటంకం ఏర్పడుతుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఒక మెమోతో భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పథకాలను నిలుపుదల చేసి గత అయిదేళ్లుగా కార్మికుల పొట్టలు కొట్టారని,సుమారు నలభై ఆరు వేల క్లెయిమ్స్ పెండింగ్ లో ఉన్నాయని,గత ప్రభుత్వం మీద నమ్మకం లేక మరో యాభై వేల కార్మికులు అర్హత ఉండి దరఖాస్తులు చేయలేదని వివరించారు. పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ నిధులు మంజూరు చేసి కార్మికులను ఆదుకోవాలని కోరారు.దరఖాస్తు చేయని అర్హులైన లబ్ధిదారుల నుండి మూడు నెలల కాల వ్యవధిలో దరఖాస్తులు స్వీకరించి,విచారణ జరిపి ఆదుకోవాలని కోరారు.జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేసిన భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని,రాష్ట్ర స్థాయి,జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి సక్రమంగా పని చేసి కార్మికులకు సంక్షేమ బోర్డు పథకాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల పోలారావు, ఎలక్ట్రీషియన్ వర్కర్స్ యూనియన్ నాయకులు సామ కృష్ణ,వై.వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

# హిందువులపై విషం చిమ్ముతున్న రాహుల్ గాంధీ

### బీజేపీ కౌన్సిలర్ పెండం గణేష్



**కోరుట్ల, జూలై 2 (నిఘా న్యూస్):** పార్లమెంటు సాక్షిగా రాహుల్ గాంధీ హిందువులను, హిందూ సమాజాన్ని అతిగా అవమానించారని రాష్ట్రపతి తీర్మానంపై ప్రసంగించ వలసిన వ్యక్తి ఉద్దేశ పూర్వకంగానే తీవ్రమైన, భయంకరమైన వాఖ్యలు చేసారని విమర్శించారు. రాహుల్ గాంధీకి ప్రతిపక్ష నేతగా కొనసాగే అర్హత లేదని పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయాలని కోరుట్ల బీజేపీ కౌన్సిలర్ పెండం గణేష్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని విచ్చినకరం చేసే విధంగా మైనార్టీలు,మెజార్టీల మధ్య తగాదాలు అయ్యే విధంగా పార్లమెంటులో పచ్చి పచ్చిగా మతోన్మాదిలా మాట్లాడుతున్నాడని ముస్లింలకు, క్రిస్టియన్లకు దేశాన్ని అప్పజెప్పాలని దురుద్దేశంతోనే హిందువులపై విషపూరిత,ద్వేష పూరిత భావజాలం ప్రయోగించినప్పుడే ఇండియా కూటమి లక్ష్యం అర్థమవుతుందని కానీ హిందూ సమాజం,హిందువులు ఉన్నంతకాలం దేశాన్ని పరిపాలించడానికి మతోన్మాద శక్తులకు గాని విషపూరిత విదేశీ వ్యక్తులకు గాని అవకాశం ఇవ్వబోమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్,బీజేపీ నాయకులు మాసం ప్రసాద్ పోతుగంటి శ్రీనివాస్, జక్కుల ప్రవీణ్ కుమార్, కాసుల గంగాధర్,కట్కం వినయ్ రంజిత్ రావ్,గుండెటి సంజీవ్, కటికం క్రాంతి, రుద్ర ప్రశాంత్ పాతర్ల కిట్టు,గుండేటి సాయికుమార్, వాసాల నవీన్,రుద్ర విగ్నేష్,విద్యారపు అభిషేక్,కంఠం ఉదయ్,చిలివేరి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగానికే పదవీ విరమణ సమాజ సేవకు కాదు

### రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ కు ఘన సన్మానం



**వనపర్తి, జూలై 2 (నిఘా న్యూస్):** పదవీ విరమణ ఉద్యోగానికేనని సమాజ సేవకు కాదని, భవిష్యత్తులో ఇంకా మీ సేవలు ప్రజలకు అవసరమని జెడ్పీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి, వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన చీర్ల శ్రీనివాసులు డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన సందర్భంగా మంగళవారం ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నప్పటినుండి పేదరికం లెక్కచేయకుండా విద్యాభ్యాసాన్ని పూర్తిచేసి ఉద్యోగం సంపాదించారని చెప్పారు. చీర్ల శ్రీనివాసులు 1995లో గోపాల్ పేటలో డిప్యూటీ తాహసిల్దార్ గా, 2000 సంవత్సరంలో పెబ్బేరు తాహసిల్దారుగా, అనంతరం కొండనాగుల, ఘణపురం, కొత్తకోట మండలాల్లో పనిచేశారని అన్నారు. నారాయణపేటలో ఆర్డీవో గా, మహబూబ్ నగర్ లో డిప్యూటీ కలెక్టర్ గా, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలో అడిషనల్ కలెక్టర్ గా పని చేస్తూ పదవీ విరమణ పొందారని గుర్తు చేశారు. పంజాబ్, తమిళనాడులో ఎలక్షన్ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించారని, దాంతోపాటు రెడ్ క్రాస్ నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంపుల్లో 46 సార్లు రక్తదానం చేశారని, ఆరుసార్లు గోల్డ్ మెడల్ వచ్చిందని చెప్పారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు సమాజానికి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ సీతారాములు, సుమిత్రమ్మ, బండారు కుమార్ స్వామి, విజయ్ సాగర్, రాయన్న, బక్క శీను పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా పరిషత్ పాలక వర్గానికి సన్మానం



**మేడ్చల్, జూలై 2 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా పరిషత్ సభ్యుల పదవి కాలం పూర్తి అవుతున్న సందర్భంగా మేడ్చల్ జిల్లా పరిషత్ ప్రజా ప్రతినిధులకు జరిగిన సన్మాన కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి రెడ్డిని, మూడుచింతల పల్లి జెడ్పిటిసి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులుసింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి మేడ్చల్, శామీర్ పేట్, కీసర మండలాల జెడ్పీటీసీలు, మేడ్చల్ శామీర్ పేట్, మూడు చింతల పల్లి,కీసర, ఘట్ కేసర్ మండలాల ఎంపిపి లను శాలువాతో సత్కరించి హర్దిక శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్ జాకట దేవరాజ్, కౌడే మహేష్ కురుమ, పెంజర్ల స్వామి యాదవ్,రామన్నగారి మణికంఠ గౌడ్, నడికొప్పు నాగరాజు ముదిరాజ్,బత్తుల శివ కుమార్ యాదవ్,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, నారెడ్డి రవీందర్ రెడ్డి,బత్తుల మధుకర్ యాదవ్,పానుగంటి రవీందర్, కనకాల శివ కుమార్, రాజు, దుర్గం వెంకటేష్ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, ఉదండపురం సత్యనారాయణ, మహేష్, వాసు, బబ్లూ, దుర్గం శివ శంకర్, మురళీ గౌడ్,రాహుల్ యాదవ్, లవంగు రాకేష్ వంజరి, గుండ శ్రీధర్ కురుమ, మధు, ఉదయ్ రెడ్డి,చింటు, శంకర్, మల్లేష్, కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయిపై ఉక్కు పాదం

### వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




**వేములవాడ, జూలై 2 (నిఘా న్యూస్):** ఒడిశా రాష్ట్రానికి చెందిన పుర్తీ బిర్స అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రంలోని నబరంగాపూరు నుండి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసి అక్కడి నుండి వేములవాడ, సిరిసిల్ల చుట్టుపక్కల ప్రాంతాలలో ఎక్కువ ధరకు అమ్మకాలు జరుపుతున్నారు. వేములవాడ పట్టణ పరిధిలోని చెక్కపల్లి రోడ్డులో నమ్మదగిన సమాచారం మేరకు వేములవాడ పోలీసులు అట్టి వ్యక్తిని చెక్కపల్లి రోడ్ లోని పెద్దమ్మ గుడి దాటిన తర్వాత పట్టుకోగా అతని వద్ద ఉన్న నిషేధిత 14.590 కిలోల గంజాయిని సీజ్ చేసి పై వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గంజాయి నిర్మూలనలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, గంజాయి కొన్నా, సేవించినా, రవాణా చేసినా, విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు. యువత డ్రగ్స్ భారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని, 2024 సంవత్సరంలో ఈ రోజు వరకు జిల్లాలో 41 కేసులలో 99 మందిని అదుపులోకి 34 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.జిల్లాలో గంజాయికి అలవాటు పడిన వారిని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి గంజాయి వలన కలుగు అనర్ధాలపైన ,ఒక సారి కేసుల పాలైతే జరిగే నష్టాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గంజాయికి అలవాటు పడి మానుకోలేని స్థితిలో ఉన్నవారి కోసం జిల్లాలో డి ఆడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి వైద్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్ ఐ లు ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డిని అంబర్ పేట్ రఘునాథ్ నగర్ బస్తీ వాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. బస్తీ వాసులు దేవరుప్పుల నరసింహ, దేవరుప్పుల వెంకటేష్, దేవరపల్లి నాగేందర్, హరినాథ్ ముదిరాజ్, నగేష్ తదితరులు కిషన్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించారు.

*-అంబర్ పేట్, జూలై 2 (నిఘా న్యూస్):*

## జాతీయ ఆర్చరీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**కర్నూల్, జూలై 2 (నిఘా న్యూస్):** ఆగష్టు నెల మూడవ వారంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో జరగనున్న జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కి చెందిన నిహాళ్ (12 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో) కీయాన (10 సంవత్సరాల లోపు బాలికల విభాగంలో) ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ జస్మిత్ కౌర్ శేఖాన్ తెలిపారు. విద్యార్థులు ఈనెల 22 నుంచి 24 వరకు విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలలో 8వ స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు.

## రేణుక ఎల్లమ్మకు ఎమ్మెల్యే పూజలు



**వేములవాడ, జూలై 2 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణంలో మహాలక్ష్మి వీధిలోని గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ తల్లి బద్దిపోచమ్మ బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ప్రజలు పాడిపంటలతో ఆనందంగా ఉండాలని వేడుకున్నానన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ను గౌడ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

### మలక్ పేట్ కార్పొరేటర్ మహమ్మద్ షఫీయుద్దీన్



**మలక్ పేట్, జూలై 2 (నిఘా న్యూస్):** ఓల్డ్ మలక్ పేట్ డివిజన్ ఎంఐఎం కార్పొరేటర్ మహమ్మద్ షఫీయుద్దీన్ శానిటేషన్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రత్యేక శాన్నిటేషన డ్రైవ్ చేపట్టి చెత్తను క్లియర్ చేయాలని తెలిపారు. డివిజన్ పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత శా సిబ్బందిపై ఉందన్నారు. స్వచ్ఛ ఆటో సిబ్బంది ప్రతిరోజూ ఉదయం చర్చ సేకరించాలని, విధుల్లో నిర్లక్ష్యం వాయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఈనెల 7న కుమ్మర్ల బోనాలు



**అంబర్ పేట్, జూలై 2 (నిఘా న్యూస్):** ఈనెల ఏడవ తేదీ ఆదివారం ట్యాంక్ బండ్లోని శ్రీ కనకాల కట్ట మైసమ్మ దేవాలయంలో నిర్వహిస్తున్న కుమ్మర్ల బోనాల జాతరకు పెద్ద సంఖ్యలో కుమ్మరి కులస్తులు తరలివచ్చి విజయవంతం చేయాలని నగర కుమ్మర సంఘం అధ్యక్షుడు మల్కాజిగిరి దయానంద్ విజ్ఞప్తి చేశారు. అంబర్ పేట కుమ్మర సంఘం అధ్యక్షుడు దేవరుప్పల నరసింహ అధ్యక్షతన స్థానిక ముత్యాలమ్మ దేవాలయంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో దయానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంబర్ పేట నియోజకవర్గం నుండి బోనాల జాతరకు భారీ సంఖ్యలో కుమ్మర కులస్తులు తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు దేవరుప్పుల వెంకటేష్ దేవరుప్పుల రమేష్, దేవరుప్పుల వీరస్వామి, దేవరుప్పుల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి దేవరుప్పుల ఆంజనేయులు, కోశాధికారి దేవరుప్పుల శ్రీనివాస్, కార్యదర్శి దేవరుప్పుల నాగేందర్, సత్యనారాయణ,కృష్ణ, దయానంద్, శివ, సంతోష్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



**అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని గోల్నాకలోని నామాజీ క్లినిక్ వైద్యుడు డాక్టర్.ఎన్.ఆనంద్ కుమార్ ను సన్మానించిన డివెన్ సేవాసమితి అధ్యక్షుడు డివెన్ నర్సింగ్ రావు, శ్రీనివాస్,కృష్ణ, శ్యామ్ మురళి తదితరులు.**

*-గోల్నాక, జూలై 2 (నిఘా న్యూస్):*



వేములవాడ ఎల్లమ్మ బోనాల సందర్భంగా ఎల్లమ్మ తల్లి దర్శనానికి వచ్చిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను సన్మానించిన పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి.
-వేములవాడ, జూలై 2 (నిఘా న్యూస్):

## అటవీ భూములకు హద్దులు ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ మను చౌదరి



**సిద్దిపేట, జూలై 2 (నిఘా న్యూస్):** అటవీ హద్దులను నిర్ధారించుటకు, ఆక్రమణలను తొలగించుటకు ఫారెస్ట్, రెవెన్యూ జాయింట్ సర్వే పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎమ్, మను చౌదరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్లో, జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్, మను చౌదరి మాట్లాడుతూ జిల్లాలో 23738 హెక్టార్ల అటవీ విస్తీర్ణం ఉందని, ఈవిస్తీర్ణం మొత్తం 77 ప్రాంతాలలో కలదని, అటవీ హద్దులనునిర్ధారించి,ఎక్కడైనాఆక్రమాలు చోటుచేసుకున్నట్లైతే వాటిని తొలగించుటకు అటవీ, రెవెన్యూ శాఖలు జాయింట్ సర్వేలను పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న అటవీ బ్లాక్ ల ప్రకటనలపై వివాదాలను తొందరగా పరిష్కరించాలని అన్నారు. రెవెన్యూ రికార్డులలో అటవీ బ్లాక్ లను చేర్చాలని అన్నారు. వన్యప్రాణుల సంరక్షణకు, వేసవి కాలంలో మంటల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్, సిద్దిపేట ఆర్డీవో సదానందం, ఫారెస్ట్ రేంజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రాక్ష మాలలతోనే జబ్బులు దూరమౌతున్నాయి

### నేపాల్ రుద్రాక్ష ఆర్గనైజర్ దుర్గ ప్రసాద్



**సిద్దిపేట, జూలై 2 (నిఘా న్యూస్):** రుద్రాక్షలు ఎంత పవిత్రమైనవో అంత శక్తి గలవని నేపాల్ రుద్రాక్ష ఆర్గనైజర్ దుర్గ ప్రసాద్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ రుద్రాక్షల పవిత్రత గురించి తెలుపుతూ ఇటీవలే సిద్దిపేట పట్టణ కేంద్రంలోని సిటిజన్ క్లబ్ లో రుద్రాక్ష మాలల ప్రదర్శన నిర్వహించామన్నారు. నేపాల్ నుంచి సేకరించిన రుద్రాక్షలు వివిధ జిల్లాలో నాలుగైదు రోజులు ప్రదర్శన చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుక రావడమే మా ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రుద్రాక్ష ధరిస్తే బీపీ, రక్తపోటు మన శరీర బాగలకు తగ్గట్టుగా అదుపులో ఉండే అవకాశం ఉంటుందన్నారు. గుండె జబ్బులతో పాటు ఇతర జబ్బులబారిన పడకుండా కూడా పని చేస్తాయని పవిత్ర గ్రంథములు తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో ఏకముఖ రుద్రాక్ష మాల నుండి 21 ముఖమల రుద్రాక్ష మాలలు లభిస్తాయని, మనిషి పుట్టిన తేది, సమయం, జన్మ నక్షత్రం అనుసరించి జాతకం చెబుతామని తెలిపారు. సావి గ్రాంలు, తులసి మాలలు, చేతికి ధరించే కంకణ నవరాత్న మాలలు, స్పటిక మాలలు, ఐశ్వర లక్ష్మి మాల, త్రిమూర్తి మాల, లక్ష్మి, సరస్వతి మాల, గణేష్ రుద్రాక్షలు లభిస్తాయని తెలిపారు. రుద్రాక్ష ఎగ్జిబిషన్ నిర్వహించి వాటి పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**వరంగల్, జూలై 2 (నిఘా న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జడ్పీహెచ్ఎస్ గంగదేవిపల్లి, మచ్చాపూర్, కొమ్మాల పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం అహింస ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోటుబుక్స్,పెన్స్ ఎగ్జామ్ ప్యాడ్, స్పూన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రజాక్ మాట్లాడుతూ అహింస ఫౌండేషన్ అనేది చక్కటి పేరని సమాజంలో అహింసను పారద్రోలి స్ఫూర్తిని నింపే నినాదంగా పనిచేస్తుందని అన్నారు. చేతల ద్వారా గాని చూపుల ద్వారా గాని ఉండ కూడదని చిన్న చీమకు కూడా హాని తలపెట్టకుండా ఉండడమే అహింస జీవన విధానం అని అన్నారు.కార్యక్రమంలో అహింస ఫౌండేషన్ వరంగల్ జిల్లా బాధ్యులు సరిత ముఖ్య అతిథి కొర్నేలు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి.యూసఫ్ ఖాన్ ఉపాధ్యాయులు స్వరూపరాణి, రతంసింగ్, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, మాధురి, జసింత తదితరులు పాల్గొన్నారు.

# రైతు భీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**పెబ్బేరు, జూలై 2 (నిఘా న్యూస్):** వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతు మరణిస్తే కుటుంబం ఇబ్బందులు పడకూడదన్న సమున్నత లక్ష్యంతో భీమా పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాగే కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు.పెబ్బేరు మండలం శాఖాపురం గ్రామానికి చెందిన నాగరాజు అనే రైతు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. రైతు భీమా పథకం ద్వారా మంజూరైన ఐదు లక్షల రూపాయల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే జిల్లా కేంద్రంలో వారి కుటుంబీలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు భీమా రైతులకు కొండంత ధీమా అందిస్తొందని అన్నారు.గుంట భూమి ఉన్న రైతుకు సైతం రైతు భీమా వర్తిస్తుందని తెలిపారు.పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ,రైతు భరోసా, రైతుబీమా, పంటల బీమా తదితర పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,సురేందర్ గౌడ్,రాములు,రామన్ గౌడ్,రాము రామకృష్ణ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై అవగాహన కల్పించాలి

### వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, జూలై 2 (నిఘా న్యూస్):** ప్రైవేట్ ఆసుపత్రుల్లో కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు అత్యధికంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం వనపర్తి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్య శాఖపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పేదవారు ప్రసవాలు కొరకు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి వెలకు వేలు డబ్బులు వృధా చేసుకుంటున్నారని తద్వారా వారి ఆర్థిక స్థితిగతులు దెబ్బతింటున్నాయని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే మెడికల్ ఆఫీసర్లు వారి పరిధిలోని ప్రతి గర్భిణితో మాట్లాడుతూ వారికి ప్రభుత్వ ఆసుపత్రిపై అవగాహన నమ్మకం కల్పించాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళే ప్రతి వంద మంది గర్భిణుల్లో 75 శాతం సీజేరియన్ చేస్తున్నారని తెలిపారు. అదే ప్రభుత్వ ఆసుపత్రిలో 40 శాతం ప్రసవాలు సీజెరియన్ ద్వారా జరుగుతున్నాయన్నారుదీనిని మరింత తగ్గించాల్సిన అవసరం ఉందని దానికి తోడు ప్రైవేట్ ఆసుపత్రికి కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిపించేందుకు కృషి చేయాలన్నారు. ఎ.ఎన్ సి.ల సంఖ్య పెంచాలని, ప్రతి గర్భిణికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏ.ఎన్.సి నమోదు చేయించి ప్రసవం జరిగే అంచనా తేదినీ నమోదు చేయాలన్నారు.గర్భిణీలకు ఎప్పటికప్పుడు పరీక్షలు చేస్తూ రక్తహీనత లేకుండా వైద్యం అందించాలన్నారు. ప్రతి పి.హెచ్.సి. లో ఉండాల్సిన అన్ని రిజిస్టర్ లు నిర్ణీత ప్రోఫార్మాలో ఉండాలని ఆదేశించారు. గర్భిణీలకు ప్రభుత్వ ఆసుపత్రులు, డాక్టర్లపై నమ్మకం కల్పించాలని అందుకు ఆశా వర్కర్లు, ఏ.ఎన్.ఎం లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వైద్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సమయపాలన పాటించి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పక్కగా విధుల్లో ఉండాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. దోమల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. డ్రైడే పకడ్బందీగా జరగాలని, జ్వరంతో వచ్చే రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి ఎక్కడైనా డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటివి వస్తె వెంటనే నియంత్రణ చర్యలు తీసుకోవాలనీ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయచంద్ర మోహన్, ప్రోగ్రాం ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో పెరిగిన ఆత్మ హత్యలు

### రైతు భోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**ఖమ్మం, జూలై 2 (నిఘా న్యూస్):** రైతు బాగుంటేనే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని, కాంగ్రెస్ పాలనలో మళ్ళీ రాష్ట్రంలో ఆత్మ హత్యలు పెరిగాయని బి.ఆర్.ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధిర అసెంబీ నియోజకవర్గంలోని చింతకాని మండలం పొద్దుటూరు గ్రామం లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రైతు భోజడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని నామ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రైతు భోజడ్ల ప్రభాకర్ ఆత్మహత్య విషయం తెలుసుకున్న నామ ఆవేదనకు చెందారు వెంటనే రైతు తండ్రి పెద్ద వీరయ్య తో చరవాణి లో మాట్లాడి, ఆత్మహత్య కు గల కారణాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామ రెవిన్యూ సర్వే నెంబర్ 276, 277లో గల బోజడ్ల ప్రభాకర్, వీరభద్రయ్య భూమిలో దగ్గర్లో గల చెరువు నుండి మొరం తోలించుకుంటే కొందరు వ్యక్తులు కక్ష పూరితంగా వ్యవహరించి రైతు పొలం లో జేసీబీ లో పొక్లైన్తో తో మట్టిని చెల్లా చెదురు చేయడం దారుణమని, రైతు ఎన్ని సార్లు అధికారాలకు విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా పోవటం శోచనీయమని నామ ఆవేదన వ్యక్తం చేసారు. రైతు ప్రభాకర్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన నామ వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడం తో పాటుగా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. రైతు భోజడ్ల ప్రభాకర్ న్యాయం చేయమని వేడుకున్నా అతని విజ్ఞప్తి పట్ల కనుకరించకుండా రైతును ఇబ్బంది పెట్టి ఆత్మహత్యకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునేలా ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించిటంతో వారు ఎంతటి వారు అయినా వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నామ డిమాండ్ చేసారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో రైతు సంక్షేమానికి కెసిఆర్ పెద్ద పీట వేశారని నామ గుర్తు చేసారు.

# అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి



- అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు వారంలోపు పూర్తి చేయాలి
- కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, జూలై 2 (నిఘా న్యూస్):** అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక సౌకర్యాలు తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం వనపర్తి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాల ఏర్పాట్లపై జిల్లా సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కడెక్కడ మరుగుదొడ్లు, తాగునీటి వసతి అవసరం ఉందో గుర్తించి వాటిల్లో వేగంగా నిర్మాణాలు ప్రారంభించాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్పందిస్తూ 154 అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, 50 కేంద్రాల్లో తాగునీటి వసతి, 10 కేంద్రాల్లో అప్గ్రేడషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆయా కేంద్రాల్లో వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని ప్రభుత్వ బడుల్లో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వారం గడువులోపు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. వేగవంతంగా, నాణ్యతగా పనులు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి లక్ష్మి బాయి, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, సీడీపీఓ లు, సూపర్ వైజర్లు, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యమే లక్ష్యం

### డాక్టర్.ఎన్.ప్రత్యూష



**హైదరాబాద్, జూలై 2 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని డాక్టర్ ఎన్. ప్రత్యూష వెల్లడించారు. సీతాఫలమండి కుట్టి వెల్లోడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రత్యూష మహిళా ఆరోగ్య క్లినిక్ లో మహిళలకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ ఆరోగ్య క్లినిక్ లో 57 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించడం జరిగిందని తెలిపారు. అందులో కొంతమంది మహిళలకు థైరాయిడ్ తో అనారోగ్య సమస్యలు, కొంతమంది మహిళలకు స్త్రీ వ్యాధి సమస్యలు, కొంతమంది మహిళలకు మూత్రాశయ అనారోగ్య సమస్యలు, మరి కొంతమంది మహిళలకు క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు తెలుస్తుందని తెలిపారు. కొందరికి సాధారణంగా వచ్చే సీజనల్ వ్యాధులు సంక్రమించాయి. అని పేర్కొన్నారు. మిగతా మహిళలు ఆరోగ్యంగానే ఉన్నారని వెల్లడించారు. తదితర మహిళలకు అవసరమగు మాత్రలు, ఔషధాలు పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. కొంతమంది మహిళలకు ఇంకా మెరుగైన వైద్యం నిమిత్తం నగరంలోని ఉన్నత ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని సూచించారు. మహిళలు ఇంటి సంసార పనులతో పాటు ఆరోగ్యంపై సైతం ప్రత్యేక శ్రద్ధ వహించి, ఆరోగ్య నియమావళి పాటించి, మహిళలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి. హెచ్. ఎన్. విజయ రాణి, ఆరోగ్య సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ అమలు చేయండి: సిపిఎం



**మోత్కూరు, జూలై 2 (నిఘా న్యూస్):** మోత్కూర్ మండల తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరై ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని,ప్రజా సమస్యల పరిష్కారాని కై సిపిఎం పోరుబాట లో భాగంగా మోత్కూరు తహసిల్దార్ కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,పైళ్ల యాదిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ వివిధ పనులపై ప్రజలు కార్యాలయానికి వచ్చి గంటలకొద్ది నిరీక్షిస్తున్నా అధికారులు సమయానికి కార్యాలయానికి రాకపోడంతో ప్రజలు ఇబ్బదులకు గురౌతున్నారని,ఈ రోజు వస్తారా,రార అని తెలుసు కుందామని ఫోన్ చేసి నప్పటికీ లిఫ్ట్ చేయక పోవడంతో సాయంత్రం వరకు పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని,సకాలంలో విధులకు హాజరై అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకం చేయాల్సి ఉన్నా,అదేది పట్టించుకోకుండా ఇష్ట రాజ్యంగా రావడం మూలంగా చదువుకునే పిల్లలు,ప్రజలు గంటల తరబడి కార్యాలయం ముందు నిరీక్షిస్తున్నారని అన్నారు.అధికారులు సమయానికి విధులకు హాజరై,ప్రజలకు అదుబాటులో ఉండే విదంగా చర్యలు చేపట్టడానికి బయోమెట్రిక్ విధానాన్ని అమలు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమిటి యాదయ్య, కందుకూరి నర్సింహా, మాంద్ర చంద్రయ్య,కొంపల్లి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కిరణ్ కుమార్ సేవలు మరువలేం

### టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ.ఖాదర్ పాష



**వనపర్తి, జూన్ 2 (నిఘా న్యూస్):** గురుకుల పాఠశాలలో కిరణ్ కుమార్ చేసిన సేవలు మరువలేమని టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ. ఖాదర్ షాష అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న కిరణ్ కుమార్ ప్రమోషన్ పై ఇబ్రహీంపట్నం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా వెళుతున్న సందర్భంగా మంగళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి పూల బోకే ఇచ్చి శుభాకాంక్షలు చెప్పారు. ఖాదర్ పాష మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి బదిలీ కాక తప్పదని, గురుకులంలో విద్యార్థులకు చేసిన సేవలు మరొకరికి ఆదర్శంగా నిలుస్తాయని, ఆయన ప్రయత్నం ఇతరులకు ప్రోత్సాహం కలిగే విధంగా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జానపద గాయకులు దప్పు స్వామి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వేదిక ప్రధాన కార్యదర్శిగా కోమటి మత్స్య గిరి



**మోత్కూరు, జూలై 2 (నిఘా న్యూస్):** మోత్కూరు పట్టణానికి చెందిన కోమటి మత్స్యగిరి ని తెలంగాణ గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ మంగళవారం తెలంగాణ గ్రంథాలయ వేదిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డా.ముదుగంటి సుధాకర్ రెడ్డి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోత్కూరు శాఖ గ్రంథాలయం డైరెక్టర్ గా గ్రంథాలయ అభివృద్ధికి చేసిన కృషిని, మోత్కూరు శాఖ గ్రంథాలయానికి కవులు, రచయితలు, ఉద్యోగులు,ఉన్నతాధికారులు ఇతర దాతల సహకారం తో సేకరించిన 13 వేల పుస్తకాల సేకరణ ఇతర గ్రంథాలయాలకు ఆదర్శంగా నిలిచారని,తన కృషికి గుర్తింపుగా తెలంగాణ గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం జరిగిందని అన్నారు.పెరుగుతున్న పాఠకులకు అనుగుణంగా అదనపు హాల్ నిర్మాణం అభినందనీయం అన్నారు. పాఠకులు పుస్తక పఠనంతో విజ్ఞానం పొందాలని సూచించారు.

## జంగమ్మెట్ ఆసుపత్రిలో ఘనంగా డాక్టర్ల దినోత్సవం



**హైదరాబాద్, జూలై 2 (నిఘా న్యూస్):** హైదరాబాద్ నగర పరిధిలోని జంగమ్మెట్ పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ డాక్టర్ల దినోత్సవం పురస్కరించుకుని నర్సింగ్ సిబ్బంది, ఆసుపత్రి వైద్య సిబ్బంది కలిసి ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ అలేఖ్యకు, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ విద్య శ్రీ కు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించి, మొక్కలను బహూకరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రసూతి వైద్యనిపుణులు డాక్టర్ అలేఖ్య, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ డాక్టర్ బిందు శ్రీ మాట్లాడుతూ డాక్టర్ వృత్తి బాధ్యతతో కూడుకుని ఉన్నదని, డాక్టర్లతో పాటు నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో ఉండి, అంకిత భావంతో విధులు నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రజల ఆరోగ్యమే తమ లక్ష్యంగా విధులు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ నాడు నాటిన మొక్కలే వృక్షాలుగా మారి ప్రజలకు ప్రాణవాయువును అందిస్తాయని స్పష్టంగా వివరించారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని కోరారు.

## సూరారంలో జగదాంబ మాత బోనాలు

### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కెపి వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూలై 2 (నిఘా న్యూస్):** సూరారం డివిజన్ నెహ్రూ నగర్ లోని జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ దేవాలయ బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై జగదాంబ మాతకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండి అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ నిజాంపేట్ కార్పొరేటర్ ఆగం రాజు డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ పోలే శ్రీకాంత్ ప్రభుదాస్ ఫెరోజ్ ఆలయ కమిటీ సభ్యులు దశరథ్, జగన్ శంకర్ మంగ్య లాల్ రవి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ పై అవగాహన కల్పించిన ఆర్డిఓ




**తూప్రాన్, జూలై 2 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండల పరిధిలోని రావెల్లిలో గల మహాత్మా జ్యోతిబా పూలే బాలికల బిసి వెల్ఫేర్ పాఠశాల బాలికలకు ఉపాధ్యాయ బృందాన్ని వేరు వేరుగా సమావేశపరిచి డ్రగ్స్, గంజాయివంటి మత్తు పదార్థ వ్యసనాలపై ఆర్డిఓ జయ చంద్రారెడ్డి అవగాహన మెలకువలను వివరించారు. అనంతరం నేటి విద్యార్థి విద్యార్థిలను ఉద్దేశించి మాట్లాడుతూ యువతతో వారి తల్లితండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై తగు సూచనలను తెలిపారు. యువత డ్రగ్స్ కు అలవాటు కాకుండా, దానిని మనకు మనముగా నిలువరించడం ఎలాగో తగిన మెలకువలను తెలియజేశారు. నేటి రోజుల్లో యుక్త వయసులోని స్కూల్, కాలేజీలో విద్యార్థి యువత డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా, వారి జీవిత మనుగడపై దృష్టి పెట్టాలని అవరగాహన సదస్సులో తెలిపారు. ఈ అవగాహన సదస్సులో వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా తిరుపతి




**ధర్మపురి, జూలై 2 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండల నూతన కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా సోగాల తిరుపతి, ఉపాధ్యక్షులుగా బుట్టి సాగర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ధర్మారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ధర్మారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం యూత్ కమిటీ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం సోగాల తిరుపతి, బుట్టి సాగర్ లను విప్ అడ్లూరి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మాపై నమ్మకంతో మండలం యూత్ పదవి బాధ్యతలు అప్పగించిన విప్ అడ్లూరికి యూత్ అధ్యక్షులు సోగాల తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు. మా నియామకానికి సహకరించిన ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు యూత్ అధ్యక్షులు సోగాల తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, కాడే సూర్యనారాయణ, జగన్ మోహన్ రెడ్డి, రూప్లా నాయక్, కొత్త నర్సింహులు, ప్రదీప్ రెడ్డి, గంధం మహిపాల్, లింగయ్య గౌడ్, దేవేందర్, అరిగే లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆడికృత్తిక ఉత్సవాల నిర్వహణపై ఎమ్మెల్యే సమీక్ష



**పాకాల, జూలై 2 (నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, ఉప్పరపల్లి పంచాయతీ, ఊట్లవారి పల్లి సమీపంలోని ఆనందంగిరిలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి వారి ఆడికృత్తిక ఉత్సవాలను ఈ యేడాది వైభవంగా నిర్వహిద్దామని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ఆలయ ఆవరణలో మంగళవారం అధికారులతో, స్థానికులతో ఉత్సవ నిర్వహణపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడికృతిక ఉత్సవాలకు పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, అందుకు తగ్గట్టుగా మౌలిక సౌకర్యాలను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తులకు తాగునీటి సమస్య రానివ్వకుండా చూడాలన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వాహనాలలో భక్తులు తరలివస్తారని,ఆ వాహనాలను పార్కింగ్ చేయటానికి సరి అయిన పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. విద్యుత్ శాఖ రెవెన్యూ శాఖ,రక్షిత తాగునీటి శాఖ,పోలీసులు సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రధాన రహదారి నుంచి ఆలయం వరకు విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించాలన్నారు. దాతల సహాయ సహకారాలతో ప్రసాదాల పంపిణీ చేయాలని సూచించారు. స్థానిక నాయకులు ఆడికృతిక ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో పాటు స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈనెల 9న వికలాంగుల మహా ధర్నా

### మల్కాజ్గిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్



**మల్కాజ్గిరి, జూలై 2 (నిఘా న్యూస్):** వికలాంగుల పెన్షన్ ఆరు వేల వృద్ధులు వితంతువులు, ఒంటరి మహిళలకు నాలుగు వేల రూపాయల పెన్షన్ పెంచిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎం అర్ పి ఎస్ వి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఈ నెల 9 వ తేదిన తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో మహాధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ సర్కిల్ నుండి బారి ఎత్తున వికలాంగుల వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహాధర్నా విజయవంతం చేయాలని కోరుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ ఉప్పల్ సర్కిల్ ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వికలాంగుల పెన్షన్ ఆరు వేలు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్ నాలుగు వేలు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్న పెంచిన పెన్షన్ ఇంకా అమలించేయకపోవడం బాధాకరం. కావున ఇప్పటికైనా స్పందించి వెంటనే పెంచిన పెన్షన్ అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి హెచ్ పి ఎస్) డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షురాలు ఎరుపలి మంగమ్మ మల్కాజిగిరి మండల అధ్యక్షురాలు బందరు లక్ష్మీ సెంట్రల్ బోర్డు డైవలప్మెంట్ పర్ డిసబులిటీ సొసైటీ అధ్యక్షులు అర్.కృష్ణ నాయక్ వి ఎచ్ పి ఎస్ సీనియర్ నాయకులు అమర్ శ్రీధర్. పాండు. రమేష్ గణకోకుల నగలింగం తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు కనీస మద్దతు ధర కోసం చట్టం తేవాలి



**మోత్కూరు, జూలై 2 (నిఘా న్యూస్):** రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం తేవాలని మోత్కూర్ మండల రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షులు పాటి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఎం.ఎస్.పి లోప భూయిష్టంగా ఉన్నాయని, స్వామి నాదన్ సిఫార్సుల ప్రకారం ఉత్పత్తి ధరకు అదనంగా 50 శాతం కలిపి ధరలు నిర్ణయించాలని, మోడీ ప్రభుత్వం ప్రకటించిన పంటల కనీస మద్దతు ధరలు రైతాంగాన్ని మోసం చేసిందని పేర్కొన్నారు. వెంటనే మద్దతులను సవరించి ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 14 రకాల పంటలకు ఉత్పత్తి ఖర్చు కు 50 శాతం కలిపి నిర్ణయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి లోపాలను సవరించి పట్టాదారు పాస్ బుక్ లను అందించాలని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని,రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన రైతు భరోసా ఎకరానికి రూ.7500 వెంటనే అందించి పెట్టుబడి సాయంకి రైతులకు భరోసా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పైళ్ల రాంరెడ్డి, మాంద్ర చంద్రయ్య, వడకాల దయాకర్ పసునూరి చంద్రరెడ్డి, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాలానుగుణ వ్యాధులతో అప్రమత్తం

### జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శ్రీధర్



**వికారాబాద్, జూలై 2 (నిఘా న్యూస్):** వర్షాకాలం కొనసాగుతుంది. కావున వర్షాకాలం వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రొఫెసర్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శ్రీధర్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. వాన కాలంలో సంక్రమించే వ్యాధుల గురించి వివరించారు. దోమ కాటు వలన డెంగ్యూ వ్యాధి, మలేరియా, బోదకాలు వ్యాధి సంక్రమిస్తుందని తెలిపారు. కలుషిత ఆహారంతో టైఫాయిడ్ జ్వరం వస్తుందని తెలిపారు. ప్రజలు దోమల కాటుకు గురికాకుండా తప్పనిసరి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ వ్యాధి మూడు స్థాయిలలో ఉంటుందని తెలిపారు. మొదటి స్థాయి డెంగ్యూ ఫీవర్, రెండవ స్థాయిలో డెంగ్యూ హిమరైజటిస్ ఫీవర్, మూడవ స్థాయి డెంగ్యూ షాక్ సింద్రోమ్ ప్రజలు మొదటి స్థాయిలో డెంగ్యూ ఫీవర్ లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్లను సంప్రదిస్తే రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్లేట్ లేట్ కణాలు తగ్గిన భయపడే అవసరం లేదన్నారు. డాక్టర్ల సూచనలు ప్రకారం ప్రాథమిక వైద్యంతోనే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని భరోసా కల్పించారు. డెంగ్యూ వ్యాధికి నిర్లక్ష్యం వహించి ప్రాథమిక దశలో వైద్యం చేయించుకోకపోతే వ్యాధి ముదిరి రెండవ, మూడవ స్థాయికి చేరుకుంటుందని వివరించారు. మూడవ స్థాయి డెంగ్యూ వ్యాధికి చేరుకున్నామంటే ప్రమాదకరమని తెలిపారు. మలేరియా వ్యాధి లక్షణాలు దుప్పట్లు కప్పుకునే స్థాయిలో చలి జ్వరం రావడం, రోజు విడిచి రోజు చలి జ్వరం రావడం, తలనొప్పి తదితర లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్లను సంప్రదించాలని కోరారు. టైఫాయిడ్ లక్షణాలు జ్వరం, తలనొప్పి, కడుపునొప్పి తదితర లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్లను సంప్రదించడం ఉత్తమం అన్నారు. వాన కాలంలో జలుబు, గొంతు నొప్పి, తదితర వైరల్ ఫీవర్ లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్లను సంప్రదించి వైద్య సేవలు తీసుకోవాలని సూచించారు. వాన కాలంలో ముఖ్యంగా దోమ కాటుకు గురి కాకూడదని సూచించారు. కలుషిత నీరు కలుషిత ఆహారం నిషేధించడం ఉత్తమమని వెల్లడించారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించి, ఆరోగ్య నియమావళి పాటించి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ప్రతి కాలనీకి తాగు నీరు

### మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి



**పటాన్ చెరు, జూలై 2 (నిఘా న్యూస్):** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీకి మంచినీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన విధంగా ప్రతి కాలనీకి మంచి నీటిని విడుదల చేయాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో ఐదు భారీ రిజర్వాయర్లు నిర్మించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందని తెలిపారు. నూతన కాలనీలకు సైతం మంచినీటిని అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఆర్వో వెంకట్రామయ్య, హెచ్ఎండబ్ల్యూఎస్ జీఎం నారాయణ, ఏఈ అమిరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



ప్రముఖ పారిశ్రామికవేత్త ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరులు బండారి నీలం రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వారికి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జన్ శేఖర్ ఆకుల మహేందర్ తదితరులు.

*–చిలుకానగర్, జూలై 2 (నిఘా న్యూస్):*

## సమస్యల వలయంలో మోత్కూర్ గురుకులం

### సమస్యలను పరిష్కరించలేని ఆర్.సి.ఓను సస్పెండ్ చెయ్యాలి

### విరిగి పోయిన రేకుల కొట్టంలో విద్యార్థుల భోజనం



**మోత్కూరు, జూలై 2 (నిఘా న్యూస్):** మోత్కూర్ పట్టణం లోని గురుకుల బాలుర హాస్టల్ లో రెండు రోజులుగా మెనూతో సంబంధం లేకుండా నాణ్యమైన భోజనము అందించకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని పలు విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం గురుకుల బాలుర పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి, యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ పూర్తిగా కాంట్రాక్టర్ల అధికారుల పర్యవేక్షణలో పాఠశాల నడుస్తుందని, పాఠశాల చుట్టూ కనీసం ప్రహరీ గోడ లేకుండా లక్షల రూ.లను ప్రతి నెల బిల్డింగ్ యాజమాన్యానికి కట్టబెడుతున్నారే తప్ప,కనీసం బిల్డింగ్ మరమ్మతులు చేయించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. విద్యార్థులకు నాణ్యతలేని వంటలతో భోజనం, నాసిరకం పాలను అందించడం.కనీసం త్రాగడానికి మినరల్ వాటర్ సౌకర్యం కల్పించలేని వ్యవస్థ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నదని అన్నారు. తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ మెంబర్ బుర్రు అనిల్ కుమార్,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, అనిల్, శ్రీకాంత్, ప్రవీణ్,వెంకటేష్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇనుప సామాను కొనుగోలు కేంద్రాన్ని తరలించాలి



**మోత్కూరం, జూలై 2 (నిఘా న్యూస్) :** పట్టణంలోని నార్కట్ పల్లి రోడ్డులో ఉన్న అతిధి బార్ వెనకాల కాలనీలో పాత ఇనుము, ప్లాస్టిక్ తదితరాల కొనుగోలు కేంద్రం నుంచి దుర్వాసనతో పాటు విషపూరిత ప్రాణులతో కాలనీ వాసుల ప్రాణాలకు ముప్పు ఉందని ఇండ్ల మధ్య నుంచి ఊరికి దూరంగా పాత ఇనుప సామాన్ కొనుగోలు కేంద్రాన్ని తరలించాలని కాలనీవాసులు మంగళవారం మోత్కూరు మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు. వానకాలం కావడంతో దోమలు,సీజనల్ వ్యాధులు, విష జ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని, భారీ వాహనాల రాకపోకలతో కాలనీ హద్దురాళ్ళు తొలగి పోతున్నాయని, తక్షణమే పురపాలక అధికారులు స్పందించి వెంటనే తొలగించాలని యశ్వంత్ మహేష్, చంద్రశేఖర్, మధు హరిబాబు,లోకేష్, కిరణ్మయి అరుణ,సురేష్, సందీప్ తదితరులు విజ్ఞప్తి చేశారు.

# టూ వీలర్ సైలెన్సర్ మాడిఫైయిడ్ చేస్తే జైలుకే

- రోడ్ల పై ఆకతాయిల ఆగడాలకు చెక్
- 72-మాడిఫైయిడ్ సైలెన్సర్లు రోడ్డు రోలర్ తో ధ్వంసం
- వాహన దారులు సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు
- జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్






**సంగారెడ్డి, జూలై 2 (నిఘా న్యూస్):** జిల్లాలో ప్రజలు సురక్షిత ప్రయాణానికి పోలిస్ శాఖ ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్. విభాగాలు అన్ని రకాల చర్యలు తీసుకొట్టుందని పేర్కొన్నారు. మంగళ వారం కలక్టర్ కార్యాలయం ఎదుట ద్విచక్ర వాహనదారులు మాడి ఫఫై యిడ్ సైలెన్సర్లు ఏర్పాటు చేసుకోనీ శబ్ద కాలుష్యం చేస్తున్న వారి నుంచి మాడి ఫైయిడ్ సైలెన్సర్లను చేసుకో స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రోర్డు రోలర్ తో 744 మాడి ఫైయిడ్ సైలెన్సర్లు ద్వ%శీ%సం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమ వేశంలో ఎస్పి మాట్లాడుతూటూ విలర్ వాహన దారులు తమ సైఖిల్ మోటర్లకు మాడిఫైయిడ్ సైలెన్సర్ ఏర్పాటు చేసుకొని రోడ్డుపై ప్రయాణం చేసే ప్రజలకు నాన ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. వీటితో పాటు శబ్ద కాలుష్యం పాల్పడు చన్నారని పేర్కొన్నారు.వారినీ గుర్తించి చట్ట ప్రకారం చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి వాహనదారులు తమ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలనీ సూచించారు.వాహనదారులు సైలెన్సర్లు ర్ మాడిఫై చేసి పెద్ద శబ్దాలతో సౌండ్-పొల్యూషన్ చేస్తూ, సామాన్య ప్రజానికానికి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తెలిపారు.అలాంటి వాహనదారులను గుర్తించడానికై సంగారెడ్డి ట్రాఫిక్ పోలీసులు గత వారం రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూన్నారని పేర్కొన్నారు. జిల్లాలో మాడిఫైడ్ సైలెన్సర్లు గల 72-ద్విచక్ర వాహనాలను గుర్తించమని తెలిపారు. అలాంటి వాహనాలు గుర్తించి వాటి నుండి సైలెన్సర్స్ తీసివేయించిడం జరిగిందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు సైలెన్సర్ మాడిఫైయిడ్ చేసిన మెకానిక్ లపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఏ వాహన దారుడైన తిరిగి మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగించినట్లైతే అట్టి వాహనదారుల లైసెన్సు రద్దు చేసి, అట్టి వాహనాన్ని సీజ్ చేయించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనదారులు కంపెనీ-సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటు చేయరాదని తెలిపారు.సంగారెడ్డి జిల్లా ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతూ స్పెషల్ డ్రైవ్స్ నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ప్రజల సురక్షిత ప్రాయాణానికి అన్ని విధాల సహకారం చేస్తుందని తెలిపారు. రోర్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ సిగ్నల్స్, యు-టర్న్లు ఫ్రీలెఫ్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి నాకబందీ ఏర్పాటు చేశామని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం, ఉదయం, సాయంత్రం స్కూల్/కళాశాల బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ చేస్తున్న వివిధ రకాల కార్యక్రమాలలో జిల్లా ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. మాడిఫైడ్ సైలెన్సర్స్ గాని మాడిఫైడ్ నెంబర్ ప్లేట్స్ గాని ఉపయోగించకూడదని డ్రంక్ అండ్ డ్రైవ్ ఉపేక్షించమని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం అందరూ కృషి చేస్తు పోలీస్ శాఖకు మీ వంతు సహాయ సహకారాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవరావు, సంగారెడ్డి డియస్పి సత్తయ్య గౌడ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుమన్, సంగారెడ్డి-టౌన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, సంగారెడ్డి రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే



**చంద్రగిరి, జూలై 2 (నిఘా న్యూస్):** పాకాల మండలం పాకాలలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన టిడిపి మహిళా కార్యకర్త మోహన లక్ష్మిని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మంగళవారం పరామర్శించారు. కొద్దిరోజులకు మునుపు టీడీపీ మాజీ వార్డు మెంబర్, మహిళా కార్యకర్త మోహన లక్ష్మి రోడ్డు ప్రమాదంలో తేలికపాటి గాయాలతో ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. కార్యకర్తలు పులివర్త నానికి సమాచారం తెలిపారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని, పాకాల జడ్పిటిసి నంగా పద్మజా బాబు రెడ్డిలు ఆమెను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి అన్ని విధాలుగా ఆదుకుంటానని ధైర్యం చెప్పారు.

## అనంతగిరికి నేడు మంత్రి రాక



**సూర్యాపేట, జూలై 2 (నిఘా న్యూస్):** అనంతగిరి మండల కేంద్రానికి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి నేటి బుధవారం రానున్నారు. అనంతగిరి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ అదే విధంగా ఎంపీడీవో నూతన కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ జడ్పిటిసి అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ హోదాలో ఉన్న మండల కమిటీ సభ్యులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## ఇల్లందులో వాహన తనిఖీలు



**ఇల్లందు, జూలై 2 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణం జగదాంబ సెంటర్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశానుసారం ఇల్లందు డిఎస్పి ఆధ్వర్యంలో జగదాంబ సెంటర్లో వెహికల్ చెకింగ్ చేయడం జరిగింది. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను, లైసెన్స్ ఇన్సూరెన్స్ లేని వాటిని తనిఖీ నిర్వహించి వాహనదారులకు కౌన్సిలింగ్ తో పాటు పలు సూచనలు జాగ్రత్తలు సూచించారు. మొత్తం 25 వెహికల్స్‌కి జరిమాన విధించి నెంబర్ ప్లేట్ పెట్టిన తర్వాతనే వెహికల్స్ పంపించడం జరిగింది. అదే విధంగా డిఎస్పి వాహనదారులకు కౌన్సిలింగ్ తో పాటు సైబర్ నేరాలపైన అవగాహన కల్పించడం జరిగింది. వాహనాల చెకింగ్ కార్యక్రమంలో ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ ఇల్లందు ఎస్ఐ. సిబ్బంది పాల్గొన్నారు.

## మూసిలో పైప్ లైన్ పనులు పూర్తి చేయండి

### బండ్లగూడ జాగిర్ మేయర్ లత గౌడ్




**బండ్లగూడ జాగిర్, జూలై 2 (నిఘా న్యూస్):** మూసిలో నిర్మిస్తున్న పైప్ లైన్ పనులను బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ లతా గౌడ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ త్వరితగతిన పైపులను పనులను పూర్తిచేసి కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడ బైరాగి గూడలో నిర్మించినటువంటి రిజర్వాయర్ లకి నీటి సరఫరాను వీలైనంత త్వరగా అందించాలని అధికారులను కోరారు.

## ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన

### ముస్తాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి




**ముస్తాబాద్, జూన్ 2 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎస్సై శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్యాసింజర్ ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా పరిమితిని మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని పేర్కొన్నారు. తాగి కాని అతివేగంగా కాని వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణం కావద్దని సూచించారు. ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలని ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు పాటించి సురక్షితంగా ఇంటికి చేరి కుటుంబాలతో ఆనందంగా ఉండాలని కోరారు.

# ఐదేళ్లలో మండలాన్ని అభివృద్ధి చేసి చూపించాం

### పటాన్ చెరు ఎంపీపీ సుష్మాశ్రీ రెడ్డి

### ఎంపిటిసిలు తాజా మాజీ సర్పంచులకు ఘన సన్మానం




**పటాన్ చెరు, జూలై 2 (నిఘా న్యూస్):** ఐదేళ్ల పదవి కాలంలో పటాన్ చెరు మండలాన్ని అభివృద్ధి పథంలో పయనించేలా శాయశక్తులా కృషి చేశామని పటాన్ చెరు ఎంపీపీ సుష్మశ్రీ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్ చెరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుష్మశ్రీ రెడ్డి అధ్యక్షతన ఎంపీటీసీలకు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్ చెరు జడ్పీటీసీ సుప్రజ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుష్మశ్రీ రెడ్డి మాట్లాడుతూ తనకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీటీసీగా గెలిచినప్పుడు తాను పుట్టి పెరిగిన భానూర్ గ్రామం తప్పా ఏదీ తెలియదని, ఐదేళ్లుగా ఎంపీపీగా ఎన్నో గ్రామాల్లో పర్యటించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో, సలహాల సూచనలతో పటాన్ చెరు మండలాన్ని సాధ్యమైనంతవరకు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పార్టీల కతీతంగా తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పటాన్ చెరు జడ్పీటీసీ సుప్రజా రెడ్డి మాట్లాడుతూ లక్షల్లో జీతాలిచ్చే కార్పొరేట్ సంస్థ ఉద్యోగాన్ని వదులుకుని ప్రజా సేవ చేయాలని లక్ష్యంతో పది వేల వేతనం ఉన్న జడ్పీటీసీకి పోటీ చేసి రాజకీయ అరంగేట్రం చేసినట్టు తెలిపారు. ఐదేళ్ల పదవీ కాలంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో పటాన్ చెరు మండలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం జడ్పీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, పటాన్ చెరు సుప్రజ వెంకట్ రెడ్డి, అమీన్ పూర్ జడ్పీటీసీ గంగుల సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్ తో పాటు ఎంపీటీసీలను, తాజా మాజీ సర్పంచ్ లను ఎంపీపీ సుష్మశ్రీని శాలువాతో సన్మానించి బుద్ధుని విగ్రహాన్ని అందజేశారు. అనంతరం ప్రజాప్రతినిధులంతా కలిసి ఎంపీపీ సుష్మశ్రీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరి, వివిధ శాఖల మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలమనేరులో ట్రాఫిక్ నియంత్రణ ఎక్కడ..?

**పలమనేరు, జూలై 2 (నిఘా న్యూస్):** పలమనేరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ సరిగా లేదని ప్రజలనుండి గట్టిగా విమర్శలు వినిపిస్తున్నాయి. నియంత్రించాల్సిన అధికారులు ట్రాఫిక్ సమస్యను చక్కదిడంలో విఫలం అవుచున్నారని, పలువురు ఇటు ప్రత్యక్షంగా, అటు పరోక్షంగా విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో చిత్తూరుజిల్లా పలమనేరు పట్టణంలోని చెన్నైబెంగళూరు నాల్గవ నెంబర్ జాతీయ రహదారి లోగల వ్యవసాయ మార్కెట్ నుండి రోడ్డుకు ఇరువైపుల భారీ వాహనాలే కాకుండా ద్విచక్ర వాహనాలు,ఇతర వాహనదారులు నిర్లక్ష్యంగా ఎక్కడబడితే రహదారిపై ఖాళీ కనబడితే అక్కడ పార్కింగ్ చేయడం జరుగుతోంది. పలమనేరు పట్టణంలో బెంగళూరు నుండి చెన్నై,అలాగే పుణ్యక్షేత్రమైన తిరుపతికి, అమరావతి రాజధాని,కుప్పం బెంగళూరు,అనంతపూర్,కడప,కర్నూల్ మదనపల్లి, చిత్తూరునగిరి వివిధ ప్రాంతాల నుండి భారీవాహనాలు ఇదే రహదారి గుండా రాకపోకలు కొనసాగించాల్సివుంది. అంతే కాకుండా అంతరాష్ట్ర సర్వీసులు కూడా బెంగళూరు, కోలారు, కే.జి.యఫ్, చెన్నై, వేలూరు, కంచి, తిరుత్తణి, హోసూరు వంటి ప్రాంతాలకు సైతం ఇదే రహదారి అనుసందానంగా ఉంది. అందులో బస్సులు, కార్లు,ట్రక్కులు ఇలా భారీ వాహనాలు వేగంగా రాకపోకలు కొనసాగిస్తుంటాయి. వాహనాలు వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉందని బస్సు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చెస్తున్నారు. ఇదే క్రమంలోమార్కెట్ నుండి రంగబాబు సర్కిల్ వరకు అక్కడ నుండి సరస్వతి కేఫ్,నందిని,రుచి-2 హోటల్ ముందరే, రోడ్డుకు అడ్డంగా భారీ వాహనాలు బస్సులు నిలవడంతో పాదచారులకు రాకపోకలకు సమస్యగా ఉండడం, అంతరాయంపై పాదచారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పలమనేరు ఆర్టీసీబస్టాండ్ లో ద్విచక్రవాహనాలు పెట్టుకోవడానికి ఆర్టీసీ యాజమాన్యం ప్రైవేట్ వ్యక్తులకి ఈ స్థలాన్ని కట్టబెట్టారు. అయినా పార్కింగ్ స్థలం ఉన్నప్పటికీ అక్కడికి ద్విచక్ర వాహనాలు వెళ్లకుండా పలమనేరు అర్బన్ పోలిస్టేషన్ ముందు వైపునే ఈ ట్రాఫిక్ నిరంతరం కొనసాగుతుంటే, పట్టించుకునే పరిస్థితి లేదు. విపరీతంగా రద్దీ వల్ల రోడ్డువిస్తరణకు అడ్డుగా మారింది. విస్తరణ పనులు చేపట్టాలంటే, సహకరించాల్సి ఉంటుంది, వారికి కూడా పోలీసులు సహకరించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్న ప్రైవేటు ఉద్యోగులు, ప్రభుత్వఅధికారులు వాహనాలను అడ్డు అదుపులేకుండా ఎక్కడబడితే అక్కడ వాహనాలను పెట్టడం వలన చర్చి నుండి చర్చ్ హాస్పిటల్ వెళ్లే రహదారి ఇరువైపులా ఇటు,అటు పోలీస్ స్టేషన్ వద్ద పలమనేరు ట్రాఫిక్ విభాగం ఉన్నప్పటికీ వాహనాలు నివారించడంలో సమస్యచక్కదిద్దాల్సిన పోలీస్ శాఖ, రెవెన్యూకార్యాలయం ప్రక్కనకూడా ఇదే తరహాలో రోడ్డుపైనే వాహనాలను నిలుపుకుంటున్నారు. ట్రాఫిక్ సమస్య పై పోలీసులు విఫలమయ్యారని స్థానికులు ఆరోపించారు. ఇప్పటికైనా ట్రాఫిక్ నియంత్రణ పై చర్యలు తీసుకోవాల్సిన ట్రాఫిక్ పోలీసులు చూసి చూడనట్లు వ్యవహిరిస్తున్న వారిపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుచున్నారు.




# డాక్టర్లను సన్మానించిన లయన్స్ క్లబ్




**వికారాబాద్, జూలై 2 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ డాక్టర్ల దినోత్సవం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణ కేంద్రంలోని మురారి ఫంక్షన్ హాల్ లో జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ కు, డాక్టర్ సాకేత్ కు, డాక్టర్ శ్రావణి, డాక్టర్ నాగిరెడ్డి, డాక్టర్ పూర్ణచంద్రయ్య యాదవ్, తదితర డాక్టర్లను కాంగ్రెస్ నాయకులు గురునాథ్ రెడ్డి, లయన్స్ క్లబ్ నిర్వాహకులు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురునాథ్ రెడ్డి లయన్స్ క్లబ్ నిర్వాహకులు మాట్లాడుతూ డాక్టర్ల సేవలను వెల కట్టలేమని వారి సేవలను కొనియాడారు. దేవుడు జన్మనిస్తే, మనిషి ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు, మనిషి ప్రాణాలను కాపాడేది డాక్టర్ లే అని వారి సేవలను అభినందించారు. డాక్టర్ల దినోత్సవం పురస్కరించుకుని డాక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నిర్వాహకులు, కోడంగల్ పట్టణ కేంద్రంలోని ప్రముఖులు పాల్గొన్నారు.

# కన్న కూతురిని మోసం చేసిన కసాయి తండ్రి

- కుమార్తె కొన్న ఇంటిని తన భార్య పేరున రాసుకున్న తండ్రి
- విచారణ చేసిన తాహాశిల్దార్



**పలమనేరు, జూలై 2 (నిఘా న్యూస్):** చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలంలోని పందిళ్ళపల్లి గ్రామ పంచాయతీ చుక్కావారి పల్లికి వచ్చి దాదాపు ఇరవై సంవత్సరాలు అయ్యిందని. మాది పెద్దపంజాణి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ, సూరకుంట్ల అని, జీవనం రిత్యా మా పుట్టినిల్లు ఐన చౌడేపల్లి మండలం చుక్కావారిపల్లి గ్రామానికి వచ్చి దాదాపు ఇరవై సంవత్సరాలు అయినది. ఐతే గతం లో మా గ్రామానికి చెందిన ఎరుకుల కాంతమ్మ వద్ద ఇంటిజాగా కొనుగోలు చేసి అక్కడే ఇంటి నిర్మాణము చేయదలచినాము. ఐతే అప్పుడు మేము కొత్తగా వచ్చియున్నాము కాబట్టి నా తండ్రి గారైన ఈదల అక్కులప్ప వద్దకు పైకము ఇచ్చియున్నాము. ఐతే మా తండ్రి ఈదల అక్కులప్ప సదరు ఇంటి జాగాను తన పేరున పత్రములు రాయించుకొని,ఇన్ని రోజులు సైలెంట్ గా ఉండి,ఇప్పుడు సదరు ఇల్లు నాదని,వెంటనే ఖాళీ చేయాలని అనునిత్యం బెదిరిస్తున్నాడు. ఐతే మేము సదరు ఇంటిని కొనుగోలు చేసినప్పటి నుండి ఇంటి పన్ను మేమే చెల్లిస్తున్నాము. 2016-17 వరకు ఇంటి పన్ను నా పేరునే అనగా యన్.సుజాత పేరునే చెల్లించి యున్నాము. అప్పటి నుండి ఎన్నిసార్లు ఇంటి పన్నులు చెల్లించిననూ రశీదులు మాత్రం ఇవ్వడం లేదు. ఇది ఏమని ప్రశ్నిస్తే మీ ఇంటి పన్నును వాలంటీర్ ఈదల జగదీష్ అక్కులప్ప పేరున మార్చియున్నాడని గ్రామపంచాయతీ కార్యదర్శి తెల్పియున్నారు. ఇదిలా ఉండగా దాదాపు ఇరవై సంవత్సరాలుగా ఇదే ఇంటిలో కాపురము ఉంటున్నాము. ఈ మధ్య మా తండ్రి గారైన ఈదల అక్కులప్ప ఇంటిని ఖాళీచెయ్యాలని,ఇటు మమ్మలను ఒత్తిడిచేస్తూ, అటు పెద్దమనుషులను రెచ్చగొడుచున్నారు. ఇదేమని మా కుటుంబ సభ్యులు అందరము అడిగితే మీరు ఎవరూ ఈ ఊరిలో ఉండకూడదని ఇల్లు ఖాళీ చేయమని 15 రోజులు టైం ఇచ్చారని. మేము అక్కడ ఖాళీ చేసిన యడల మళ్ళీ ఇంటిని కొనుకోవడనికి మాకు ఆర్థిక స్థోమత లేదన్నారు. మేము దినసరి కూలీలుగా జీవనము సాగిస్తున్నాము. రోజు రోజుకు మా తండ్రి అక్కులప్ప గొడవలు చేస్తూ,నన్ను,నా కుటుంబ సభ్యులను చంపేస్తామంటున్నారని,నేను ఉన్న ఇంటికి అనుభవ పత్రము ఇప్పించి కుటుంబాన్ని కాపాడగలరని చిత్తూరు జిల్లా కలెక్టర్ కు సుజాత పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ లో వినతి పత్రం సమర్పించారు. సదరు వినతి పత్రం విచారణ నిమిత్తం మంగళవారం చౌడేపల్లి తాహాశిల్దార్ శివరాముడు,రెవిన్యూ ఇన్పెక్టర్ సుధాకర్ నాయక్, గ్రామ రెవిన్యూ అధికారి మల్లికార్జున రెడ్డి సదరు వివాద స్థలాన్ని పరిశీలించి గ్రామకంఠంలో ఎవరైతే నివశిస్తున్నారో వారికే వర్తిస్తుందని తెలియజేశారు. ఈ సమస్య పైన ఇంటిపట్టాకు సంబందించి పూర్తి వివరాలు రెవిన్యూ రికార్డులు పరిశీలించి తెలిజేస్తామని,అప్పటి వరకు ఎవరూ గొడవలు పడకూడదని,అలా ఎవరైనా అతిక్రమిస్తే చట్టరిత్యా చర్యలకు ఆదేశిస్తామని అన్నారు.

## పాలన ముగిసినా ప్రజల మధ్యనే ఉండాలి

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి, జూలై 2 (నిఘా న్యూస్):** జూలపల్లి మరియు ఎలిగేడు మండలాల్లో చివరి సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీపీల అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని దిశ నిర్దేశం చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు. చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా జూలపల్లి, ఎలిగేడు మండలాలకి చెందిన పాలకవర్గాల పదవి కాలం ముగించడంతో వారిని ఘనంగా సన్మానించారు. వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా గఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ పదవీకాలం ముగిసిందని నాయకులు స్తబ్దతతో ఉండవద్దని, ప్రజా సమస్యలు తీర్చడానికి ప్రతి అధికారితో సమన్వయంతో పనిచేయాలని అన్నారు. నియోజకవర్గంలో పలు సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని త్వరలోనే తీర్చనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ సమస్య ఉందని, కొద్ది రోజుల క్రితం పెద్దపెల్లి నియోజకవర్గంలో సమావేశం నిర్వహించి వాటికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీలు, జెడ్పిటిసిలు, ఎంపీడీవోలు, తహశీల్దారులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలతో బాధితులకు సత్వర న్యాయం

### పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి



**పెబ్బేరు, జూలై 2 (నిఘా న్యూస్):** ప్రస్తుత పరిస్థితులకు అనుకూలంగా రూపొందించిన నూతన చట్టాల వల్ల బాధితులకు సత్వర న్యాయం కలుగుతుందని పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం నూతన చట్టాల అమలుపై కలం నిఘా విలేఖరీతో మాట్లాడారు. ఈసందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. బ్రిటిష్ కాలంలో తయారు చేసిన చట్టాలు ప్రస్తుత పరిస్థితులకు సరితూగట్లేదన్నారు. నేరస్తులకు తక్షణమే శిక్షలు పడేలా నూతన చట్టాలు దేశవ్యాప్తంగా అందుబాటులోకి వస్తున్నట్లు తెలిపారు. మహిళలు, బాలికలపై దాడులు చేయాలంటే భయపడేలా నూతన చట్టంలో అనేక మార్పులు జరిగాయని పేర్కొన్నారు. దీంతో పాటు ఆన్లైన్ ద్వారా బాధితులు స్టేషన్కు రాకుండానే ఫిర్యాదు చేసే వెసులుబాటు ఉందన్నారు.

## తప్పిపోయిన చిన్నారులను..

### తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు



**రాజేంద్రనగర్, జూలై 2 (నిఘా న్యూస్):** తప్పిపోయిన ఇద్దరు చిన్నారులను రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు కాపాడి తమ తల్లి చెంతకు చేర్చారు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో పీసీలుగా పని చేస్తున్న యాదయ్య, వెంకట్‌రెడ్డి, శివలు పోలీస్‌స్టేషన్ బయట తమ విధులు నిర్వహిస్తున్నారు. కార్తీక్(6), మరో బాలుడు(4)లు తప్పిపోయి ఉన్నారు. ఓ ఆటో డ్రైవర్ వీరిని కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించాడు. కాగా పోలీసులను చూసి ఆటో డ్రైవర్ పారిపోయాడు. ఇద్దరు చిన్నారులను వివరాలు అడగగా దీంతో శంషాబాద్ హుడా కాలనీ హైట్స్‌లో పిల్లల గురించి ఆరా తీయగా వారు ఆడుకుంటూ శంషాబాద్‌లో మధ్యాహ్నం రైల్వే స్టేషన్‌కు చేరుకోని రైలు ఎక్కి బుద్వేల్ రైల్వే స్టేషన్‌లో దిగి తప్పిపోయారన్నారు. వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి అప్పగించడం జరిగిందన్నారు. పీసీలు చేసిన పనికి నెటిజన్ల తో పాటు అధికారులు అభినందించారు.

## అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలి

### సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ




**మధిర, జూలై 2 (నిఘా న్యూస్):** అర్హులైన ప్రతి రైతుకి రైతు భరోసా ఇవ్వాలన్నారు దెందుకూరు గ్రామ సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ. మంగళవారం మండల పరిధి దెందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మహాజన సభ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన వెంకటకృష్ణ మాట్లాడుతూ,రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా పథకం అర్హులైన లబ్ధి దారులకు అందించేందుకు ప్రభుత్వం రైతుల అభిప్రాయ సేకరణ చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యం మేరకు ఆగస్టు 15 లోపే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. రైతు భరోసా పథకం అమలుపై రైతులు తమ సలహాలు, సూచనలను వివరించారు. ఈ సమావేశంలో సహకార శాఖ అధికారులు ఎం నేరజ, సబ్ రిజిస్టర్ కళ్యాణి, సబ్ రిజిస్టర్ శంకర్, మండల వ్యవసాయ అధికారులు శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్లు నన్నే బోయిన గంగరాజు, మచ్చ గోపీచంద్, గురువారెడ్డి, సొసైటీ సెక్రటరీ వెంకటేశ్వరరావు సొసైటీ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక పరిజ్ఞానం రైతుల వద్దకు చేరాలి

## అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
### ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల




**రాజేంద్రనగర్, జూలై 2 (నిఘా న్యూస్):** ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని ఆరుగాలం శ్రమిస్తూ దేశానికి అన్నం పెట్టే రైతాంగాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టేందుకు వ్యవసాయ,అనుబంధ శాఖలు సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. మంగళవారం రాజేంద్రనగర్ లోని తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ లో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ కాంప్లెక్స్ భవన సముదాయాన్ని ఆయన స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,జిల్లా కలెక్టర్ శశాంక తో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. దేశానికి,రాష్ట్రానికే కాకుండా యావత్ సమాజానికి ప్రధాన వనరుగా ఉన్న వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయాలతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే రానున్న రెండు మూడు నెలల వ్యవధిలోనే రైతు భరోసా, రైతు రుణమాఫీ,రైతు బీమా కార్యక్రమాల ద్వారా అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం సుమారు రూ.50వేల కోట్ల పైచిలుకు నిధులను వెచ్చించనుందని వెల్లడించారు. ప్రభుత్వ ఖజానా పై ఎనలేని భారం పడుతున్నప్పటికీ, రైతుల శ్రేయస్సే పరమావధిగా ప్రభుత్వం సాగు రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతు నేస్తం కార్యక్రమాల ద్వారా అన్నదాతల అభిప్రాయాలతో పాటు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారుల సలహాలు, ప్రజా ప్రతినిధులు అభిప్రాయాలు,అన్ని వర్గాల ప్రజల సూచనలను క్రోడీకరించి వారి మనోభావాలకు అనుగుణమైన నిర్ణయాలతో రైతు భరోసాను అమలు చేస్తామని, ఈ విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి బేషజాలు లేవని మంత్రి స్పష్టం చేశారు.ఒక్క రైతు రుణమాఫీ ద్వారానే రూ.31 వేల కోట్ల మేరకు రైతాంగానికి ప్రయోజనం చేకూర్చనున్నామని, పాత పద్ధతి ప్రకారమే రుణమాఫీ అమలు జరుగుతుందని వెల్లడించారు.ఈ ఏడాది నుండే రైతు బీమాను సైతం అమలు చేయాలని ప్రభుత్వం పట్టుదలతో ఉందన్నారు.ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా చిత్తశుద్ధితో కృషి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.వివిధ కారణాల వల్ల సాగు రంగంలో నెలకొన్న స్తబ్ధతను దూరం చేస్తూ, వ్యవసాయ శాఖ అన్ని విధాలుగా తమకు అండగా నిలుస్తుందనే నమ్మకాన్ని రైతుల్లో పెంపొందించాలని సూచించారు. అధికారులు తమ అనుభవాన్ని, విషయ పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో ప్రతి రైతు వరకు చేరుస్తూ,వారి కష్ట నష్టాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భూమి సారాన్ని బట్టి ఏ రకమైన పంటలు వేయాలి,మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా ఏ పంట సాగు చేస్తే లాభాలు వస్తాయి,నూతన వంగడాలు, అధునాతన పద్ధతుల గురించి రైతాంగాన్ని చైతన్యపరచాలన్నారు. అప్పుడే వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తేగలుగుతామని, అన్నదాతను ఆర్థికంగా అభివృద్ధి చేయగలుగుతామని తెలిపారు.ఒక్కో రైతు వారీగా, వ్యవసాయ క్షేత్రాల సర్వే నెంబర్ ప్రకారంగా భూసార పరీక్షలు నిర్వహిస్తూ, వాటి ఫలితాలను రైతులకు అందజేయాలని సూచించారు.నేల స్వభావాన్ని బట్టి తగిన పంటలు సాగుచేసేలా రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని మంత్రి అధికారులకు మార్గ నిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా నకిలీ,నాసిరకం ఎరువులు,విత్తనాలకు ఆస్కారం లేకుండా పర్యవేక్షణ చేయాలని, రైతుల అవసరాలకు సరిపడా నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతాంగ ప్రయోజనాల కోసం కృషి చేసే అధికారులు, సిబ్బందికి ప్రభుత్వం ఎల్లవేళలా తోడ్పాటుగా నిలుస్తుందని,వారికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని మంత్రి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు,జాయింట్ జాయింట్ సెక్రటరీ ఉదయ్ కుమార్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ఉద్యానవన శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాష, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి, నిఖిల,చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆఫ్ రిసెర్చ్ రఘురాం, ఎమ్.డి.ఆఫ్ మార్క్‌ఫెడ్ సత్యనారాయణ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సత్యమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే



**చంద్రగిరి, జూలై 2 (నిఘా న్యూస్):** పాకాల మండలం సత్యమ్మగుడి వీధిలో గంగ జాతర సందర్భంగా శ్రీశ్రీ సత్యమ్మ తల్లికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పట్టు వస్త్రాలు మంగళవారం సమర్పించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి సత్యమ్మగుడి ఆలయ కమిటీ సభ్యులు,టిడిపి నాయకులు కలిసి మేళ తాళాలతో పూర్ణకుంభంతో అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పులివర్తి నానికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి,అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యేని సన్మానించారు.ఈ కార్యక్రమంలో సత్తమ్మ గుడి కమిటీ సభ్యులు,పాకాల జడ్పిటిసి నంగా పద్మజా బాబు రెడ్డి,మండల కన్వీనర్ నాగరాజ నాయుడు, కార్యదర్శి పల్గుణ,టిడిపి సీనియర్ నాయకుడు వలపల అధ్యక్షులు నాయుడు,మాజీ ఎంపీటీసీలు గౌతమి, విజయలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కమాండ్ కంట్రోల్ పనులపై సమీక్ష
### స్మార్ట్ సిటీ ఎండి అదితీసింగ్



**తిరుపతి, జూలై 2 (నిఘా న్యూస్):** నగరంలో అత్యాధునిక సాంకేతక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై తిరుపతి స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ మంగళవారం అధికారులు, కాంట్రాక్ట్ నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఇంజినీరింగ్, ఏఈకామ్, కాంట్రాక్టు ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ అదితిసింగ్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు ఆలస్యం అవుతోందని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న ఈ సెంటర్ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.అధికారులు, నిర్మాణ నిర్వాహకులు సమన్వయం చేసుకుని పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు.పనుల్లో జాప్యం జరగకుండా అనుకున్న మేర పనుల పూర్తి చేయాలన్నారు. ఈ కేంద్రం ద్వారా నగరంలో భద్రత మరింత పెరుగుతుందని, నగరంలో ఏ మూల ఏమి జరిగినా క్షణాల్లో తెలిసే విధంగా సెంటర్ పనిచేస్తుందన్నారు. అలాగే వాహనాల రాకపోకల నియంత్రణ, నగరంలో కాలుష్య నియంత్రణ, యూజర్ చార్జీల వసూళ్లు, అపరాధ రుసుము విధింపు వంటి కార్యక్రమాలు ఈ సెంటర్ ద్వారానే సాగుతుందన్నారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఏ ఈ కామ్ ప్రతినిధి బాలాజీ,కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు
### ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు, జూలై 2 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. పెద్దమందడి మండలం మోజర్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన నూతన ఆదనపు గదిని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని,పుస్తకాల పంపిణీలో, దుస్తుల పంపిణీలో, మధ్యాహ్న భోజనం ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి నిర్లక్ష్యం వహించారాదని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యుగేందర్,ఎంఈఓ జయశంకర్ లను ఆయన ఆదేశించారు.కార్యక్రమంలో ఎంపీపీ రఘు ప్రసాద్, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి, అమ్మపల్లి మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్,మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య గౌడ్,ఖిల్లాఘణపురం సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ చాపల సత్య రెడ్డి,మాజీ సర్పంచ్ వెల్టూరు శ్రీనివాస్ రెడ్డి,రామకృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి,మణిగిల్ల తిరుపతిరెడ్డి,జయపాల్ రెడ్డి,రాఘవేందర్ శెట్టి,వెంకటరామిరెడ్డి,కొత్తకోట శేఖర్,డీలర్ శ్రీనివాస్,వివేక్, టైలర్ రవి రామాంజనేయులు,రాఘవేందర్,రామ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**యాదాద్రిభువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి నీ పదవీ విరమణ సందర్భంగా వలిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.**

*-వలిగొండ జూలై 2(నిఘా న్యూస్)*

# రేషన్ కార్డులు పెన్షన్లను మంజూరు చేయాలి



**వలిగొండ, జూలై 2 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో రేషన్ కార్డులు లేని కుటుంబాలకు ప్రభుత్వం రేషన్ కార్డులను, 60 సంవత్సరాల నిండిన వృద్ధులందరికీ నూతన పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. సిపిఎం నిర్వహిస్తున్న రెండవరోజు పోరుబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం దాసిరెడ్డిగూడెంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమంది పేదలకు రేషన్ కార్డులు లేకపోవడం వల్ల రేషన్ బియ్యం తో పాటు వివిధ రకాల సంక్షేమ పథకాలకు వారు దూరమవుతున్నారన్నారు. మేము అధికారంలోకి రాగానే రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయలేదని వెంటనే నూతన రేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అనేకమంది వృద్ధులు 60 సంవత్సరాలు నిండిన తమకు పెన్షన్ అందక ఎదురుచూపులు చూస్తున్నారని 60 సంవత్సరాలు నిండిన వారందరికీ వెంటనే నూతన పెన్షన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు, దాసిరెడ్డిగూడెం నుండి రేపాకు కు వెళ్లే రోడ్డులో ఉన్న కల్వర్టులు వర్షాకాలం సమయంలో నీరు చేరడం వల్ల ఆరోడ్డు మార్గంలో వెళ్లే రేపాక, కంచనపల్లి గ్రామాల ప్రజలకు,ప్రయాణికులు ప్రయాణం చేయలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని వెంటనే రెండు కల్వర్టుల స్థానంలో బ్రిడ్జిలను నిర్మించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో కొత్త కాలనీలో ఉన్న ఎస్సీ కాలనీలో ఓపెన్ డ్రైనేజీ వల్ల అక్కడ నివసిస్తున్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఓపెన్ డ్రైనేజీని అండర్ గ్రౌండ్ డ్రైనేజీగా మార్చాలని డిమాండ్ చేశారు. దాసిరెడ్డిగూడెం నుండి వలిగొండ కు వచ్చే మార్గంలో మూలమలుపుల వద్ద హెచ్చరికల బోర్డులు లేక అనేక ప్రమాదాలు జరిగాయని వాటిని ఏర్పాటు చేయడం వల్ల మరిన్ని ప్రమాదాలు జరగకుండా అరికట్టవచ్చని వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం శాఖ కార్యదర్శి కొమ్ము స్వామి, నాయకులు ఫాలోజు శంకరాచారి,కందుల బాలయ్య,అశోక్ నరసయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి



### బిజెపి జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు

**మధిర, జూలై 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని బిజెపి జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయంలో బీజేవైఎం ఆధ్వర్యంలో రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలపై బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రాంశెట్టి నాగేశ్వరావుతో కలిసి తహశిల్దార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీళ్ళు,నిధులు,నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే,కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా నిరుద్యోగ యువతీ యువకులని మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బీజేవైఎం నిరంతరం పోరాటాలు చేస్తూ వస్తుందన్నారు. అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ నిరుద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారుల రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళలన్నారు. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలని, గ్రూప్ 2, గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలని, 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని వెంటనే నిర్వహించాలని అన్నారు.ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్ట్ ఫోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలని, నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కేటాయించాలని, పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవో నెంబర్ 46ను వెంటనే రద్దు చేయాలని,జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయుకులు గడ్డం శ్రీహరి,బాడీశ అర్జునరావు, పగడాల నాగేంద్రబాబు, మాదిరాజు సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రతిభావంతులు

**పెద్దపల్లి, జూలై 2 (నిఘా న్యూస్):** ఊషన్నపల్లి పాఠశాల హెచ్ఎం ఈర్ల సమ్మయ్య కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని పెంతాల అభిజ్ఞ క్రీడా పాఠశాల ప్రవేశం కోసం జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయింది. మంగళవారం ఊషన్నపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య స్థానిక స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సునీత చేతుల మీదుగా విద్యార్థినికి ఇంగ్లీష్, తెలుగు డిక్షనరీని బహుకరించి, అభినందనలు తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో కూడా విద్యార్థిని అత్యంత ప్రతిభ కనబరిచాలని, కాంప్లెక్స్ హెచ్ఎం సునీత, పాఠశాల హెచ్ఎం ఈర్ల సమ్మయ్య, అమృత సురేష్, పాఠశాల కమిటీ చైర్మన్ లు ఆకాంక్షించారు. ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుంచి ఊషన్నపల్లి పాఠశాలకు బదిలీ అయిన ఈర్ల సమ్మయ్య మంగళవారం పాఠశాలలోని పిల్లలకు అరటిపళ్ళు, బిస్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పిల్లలే ప్రతిభావంతులని, ఊషన్నపల్లి పాఠశాలలో గురుకుల, నవోదయ, సైనిక్ స్కూల్ ప్రవేశం కోసం ప్రత్యేకంగా శిక్షణనిస్తున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు పంపించే పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఉషన్నపల్లి పాఠశాలలో చేర్పించి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఈర్ల సమ్మయ్య కోరారు. పెంతాల అభిజ్ఞ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎన్నికవడం పట్ల మండల విద్యాశాఖాధికారి టి. సురేందర్



కుమార్, ఎంఎన్ఓ సిరిమల్ల మహేష్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం నరెడ్ల సునీత, పాఠశాల హెచ్ఎం ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్, పీడీ కుమారస్వామి, విద్యా కమిటీ చైర్మన్, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని అభిజ్ఞకు అభినందనలు తెలియజేశారు.

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి
### అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి



**కూసుమంచి, జూలై 2 (నిఘా న్యూస్):** అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ , ఇతర శాఖల అధికారులతో పాలేరు నియోజకవర్గంలో చేపట్టిన పనుల పురోగతి, చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించి నియోజకవర్గంలో చేపడుతున్న పనుల పూర్తికి అధికారులు వ్యక్తిగత శ్రద్ధ చూపాలన్నారు. నియోజకవర్గ పరిధిలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖచే నియోజకవర్గ పరిధిలో సిఆర్ఆర్, ఎంఆర్ఆర్, పిఎంజిఎస్ వై, ఎస్డీఎఫ్, సాట్స్, ఎన్ హెచ్ఎం, ఎంపిలాడ్స్, డిఎంఎఫ్టి, ఏపిపిసి, పిఎంఏజివై, జిపి వర్క్స్, ఇజిఎస్ తదితర గ్రాంట్ల క్రింద రూ. 11904.48 లక్షల అంచనాలతో 964 పనులు మంజూరు కాగా, 577 పనులు పూర్తయినట్లు, 91 పనులు పురోగతిలో వుండగా, 296 పనులు ఇంకనూ ప్రారంభం కాలేదని తెలిపారు.పురోగతిలో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని, ఇంకనూ ప్రారంభం కాని పనులు ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. రోడ్లు, భవనాల శాఖచే ఇతర ప్లాన్, ప్లాన్, నాన్ ప్లాన్, ఆర్డీఎఫ్, ఎస్సిఎస్డీఎఫ్, ఎస్టీఎస్డీఎఫ్, సీఆర్ఎఫ్ పద్దుల క్రింద చేపట్టిన పనుల పూర్తికి కార్యాచరణ చేసి, పనుల పరిస్థితిపై నివేదిక సమర్పించాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖ నుండి రోడ్లు భవనాల శాఖ స్వాధీనం చేసుకొనే రోడ్ల ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మంజూరు కావాల్సిన, ప్రభుత్వానికి డివియేషన్ కోసం పంపాల్సిన పనుల వివరాలు సమర్పించాలన్నారు. ఏ ఏ రోడ్లకు కేంద్రం నుండి, ఏ ఏ రోడ్లకు రాష్ట్రం నుండి నిధుల సేకరణ చేయాలో కార్యాచరణ చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 13 ఆరోగ్య ఉపకేంద్రాలకు భవనాల నిర్మాణం చేపట్టగా, 9 నిర్మాణాలు పూర్తి అయినట్లు, మిగతావి ప్రగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు. చెల్లింపులు హెూల్డ్ లో ఉన్న పనులు, చాలా కాలం నుండి చెల్లింపులకు వేచివున్న పనుల వివరాలు సమర్పించాలన్నారు. స్థల సమస్యలు ఉన్న పనులు శాఖల సమన్వయం తో వెంటనే పరిష్కారం చేయాలని ఆయన తెలిపారు. అభివృద్ధి పనులకు స్థల సేకరణ కు సహకరించాలన్నారు. ప్రజల నుండి స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపాలన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తికి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వెంటనే పూర్తి చేయాలన్నారు. గ్రామ సభలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు భూసేకరణ వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇఇ వెంకట వేణు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, నియోజకవర్గ మండలాల తహశీల్దార్లు, పీఆర్, ఆర్ అండ్ బి శాఖల డిఇ లు, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ లు ముగిసినా.. బిఎల్ ఓలకు అందని వేతనాలు



**పలమనేరు, జూలై 2 (నిఘా న్యూస్):** ఎన్నికలు ముగిసి నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు బిఎల్వోలుకు వేతనాలు మాత్రం అందలేదని అనేకమంది బిఎల్వోలుగా పనిచేసిన వారు ఆరోపిస్తున్నారు. చిత్తూరు జిల్లా పలమనేరు డివిజన్ నందు దాదాపు 200 లకి పైగా వివిధ సచివాలయం సిబ్బంది బి ఎల్ ఓ లుగా పని చేయడం జరిగింది కానీ ఎలక్షన్స్ ముగిసి నెల అవుతున్నా ఇప్పటివరకు అందవలసిన గౌరవ వేతనం అందక పోవడం గమనార్హం. ఈ విషయంపై సంబంధిత అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే ఇ సిఐ బి ఎల్ ఓ లకి గౌరవ వేతనం ప్రతి బి ఎల్ ఓకి ఇవ్వమని ఉన్నత అధికారులు ఆదేశించడం జరిగింది, దానితోపాటు అలివేన్సులు కూడా ఇవ్వమని జారీ చేసిన రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. పక్క డివిజన్ లో బంగారుపాళ్యం, కాకుండా పుంగనూరులో కూడ కనీసం అలివెన్స్, బి ఎల్ఓ లకి,అందించడం జరిగిందని గుర్తు చేశారు. పలమనేరు డివిజన్లో మాత్రం అలివేన్స్ జాడ లేకపోవడం ఆశ్చర్యపరుస్తుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పలమనేరు ఆర్ డిఓ, ను ఈ విషయమై వివరణ కొరగా బి ఎల్ వో లకు రావాల్సిన గౌరవ వేతనం ప్రభుత్వం వద్ద నుండి రాలేదని అందుకే జడ్పీ సిఇవో. కార్యాలయం నుండి ఇవ్వడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. హె చ్ యూ, అయితే ఇందులో బిల్ ఓ లకు ఇవ్వాల్సిన భృతి గురించి మట్లాడకపోవటం 2 సంవత్సరాల నుండి గౌరవ వేతనం ఇవ్వక పోవటం పలువురిని విస్మయానికి గురిచేస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని బిఎల్ కి రావలసిన గౌరవేతన బకాయిలను సకాలంలో చెల్లించేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

# తెలంగాణ క్రికెట్‌లో నూతన శకం

### జిల్లా స్థాయిలో స్టేడియం నిర్మాణాలు

### హెచ్ సి ఏ అధ్యక్షులు జగన్ మోహన్ రావు



**ఉప్పల్, జూలై 2(నిఘా న్యూస్):** క్రికెటర్లకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ మోహన్ రావు గుడ్ న్యూస్ తెలిపారు. జిల్లా లెవెల్ స్టేడియాలను నిర్మించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులన్నీ పూర్తయ్యాయని, బిసిసిఐ నుంచి ఫండ్స్ విడుదలైనట్లు తెలిపారు. ఆగస్టు 8 నుంచి డొమెస్టిక్ సీజన్ ప్రారంభమవుతుందని, ఉమెన్స్ లీగ్ క్రికెట్ నిర్వహించేందుకు రోడ్డు మ్యాప్ సిద్ధం చేశామని, తెలంగాణలో క్రికెట్ నూతన శకం ఆరంభం కాబోతుందన్నారు.

# ధర్మ ప్రచారంతోనే... సమాజంలో శాంతి సుస్థిరతలు

### గోస్పాడులో ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాలు



**నంద్యాల, జూలై 2 (నిఘా న్యూస్):** ధార్మిక వ్యాప్తి ద్వారానే సమాజంలో శాంతి సుస్థిరతలు నెలకొంటాయని, ధర్మ రక్షణ ప్రతి మానవుని కర్తవ్యమని, ధర్మాన్ని మనం పాటించినపుడే మనకు తద్వారా దైవానుగ్రహం కలుగుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన గోస్పాడు నందు వెలసిన శ్రీ సోమనందీశ్వర స్వామి దేవస్థానం నందు మంగళవారం నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాలను ప్రారంభం సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ శ్రీమద్రామాయణం - జగతికి ఆదర్శం అనే అంశంపై సుదీర్ఘంగా ప్రవచించారు. ఈ కార్యక్రమంలో శ్రీసోమ నందీశ్వర స్వామి దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీకంఠ నందీశ్వర శర్మ, గ్రామ సర్పంచ్ పరదేశి ప్రమీల బాలన్న, గ్రామవికాస భారతి నంద్యాల జిల్లా అధ్యక్షులు చిలంకూరి నాగరాజేశ్ కుమార్ రెడ్డి, అర్చకులు చింతకుంట సురేశ్ శర్మ, కె.చిన్నగుర్రప్ప, డొల్లు తిమ్మయ్య, కె.సుబ్బరాయుడు జి.కృష్ణుడుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ మర్రి దీపిక



**మేడ్చల్, జూలై 2(నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మున్సిపాలిటీ చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్‌తో పాటు మేడ్చల్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ గౌడ్, కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, ఎం శ్రీనివాసరెడ్డి కో ఆప్షన్ సభ్యురాలు గీతా మధుకర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## 213 మంది ఖైదీలకు

# క్షమాభిక్ష

- సత్ప్రవర్తన నేపథ్యంలో ముందస్తు విడుదల
- విడుదల కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి దరఖాస్తు చేసుకున్న కుటుంబ సభ్యులు



**హైదరాబాద్, జూలై 2(నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం 213మంది ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదించింది. దీర్ఘకాలంగా జైళ్లలో మగ్గుతున్న తమ కుటుంబ సభ్యులను విడుదల చేయాలంటూ ఖైదీల కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజా పాలనలో దరఖాస్తులు అందజేశారు. స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల ఆధారంగా ఖైదీల ముందస్తు విడుదలకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు. దరఖాస్తులను పరిశీలించిన సీనియర్ అధికారులు, అర్హులైన వారి వివరాలను హైలెవల్ కమిటీ ముందుంచారు. హైలెవల్ కమిటీ విడుదలకు అర్హులైన ఖైదీల జాబితాను క్యాబినెట్ ముందు ఉంచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని క్యాబినెట్ ఖైదీల విడుదలకు ఆమోదముద్ర వేసింది. అనంతరం ఆ జాబితాకు గవర్నర్ ఆమోద ముద్ర వేయడంతో ఖైదీల ముందస్తు విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం చర్లపల్లి జైలు నుంచి 213 మంది ఖైదీలు బుధవారం విడుదల కానున్నారు. వీరిలో 205 మంది యావజ్జీవ శిక్ష పడిన వారు, ఎనిమిది మంది తక్కువ కాలం శిక్షపడిన వారు. వీరందరికి జైలులో వివిధ వృత్తులకు సంబంధించిన నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఇచ్చారు. మెరుగైన ప్రవర్తన ద్వారా సమాజంలో తిరిగి కలిసిపోవడానికి వారందరికీ కౌన్సెలింగ్ ఇప్పించారు.

# పీర్జాదిగూడలో ప్లాస్టిక్ పాలు

### స్థానికుల ఫిర్యాదుతో కల్తీ పదార్థాలను సీజ్ చేసిన అధికారులు







**హైదరాబాద్, జూలై 2 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడా మున్సిపాలిటీలోని పి అండ్ టి కాలనీలో ఓ పాల కేంద్రంలో కెమికల్స్ తో కూడిన ప్లాస్టిక్ పాలను అమ్ముతున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. ఈ మేరకు ఓ వినియోగదారుడు మంగళవారం ఉదయం తీసుకెళ్లిన పాలను వేడి చేయగా ప్లాస్టిక్ లా సాగుతూ ఉండడంతో ఆందోళనకు గురై స్థానిక నేతలను సంప్రదించాడు. ఈ మేరకు చైల్డ్ ప్రొటక్షన్ ఫోరం అధ్యక్షులు మహాదేవ్ ప్రసాద్ ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో సదరు పాలకేంద్రంపై దాడి చేసి పాలను, పాల పదార్థాలను సీజ్ చేశారు. పి అండ్ టీ కాలనీలో రెడ్డి మిల్క్ సెంటర్ పేరుతో బీబీనగర్ కు చెందిన కొన్ని సంవత్సరాలుగా పాల కేంద్రాన్ని నడుపుతున్నారు. ఈ పాల కేంద్రంతో కెమికల్స్ తో తయారు చేసిన పాలను విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. కాగా ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారులు ఈ వ్యవహారంపై ఇంతవరకు దాడులు చేయకపోవడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తం అవుతుంది. ఈ పాలను కొన్ని సంవత్సరాలుగా తాగుతున్న చిన్నారుల ఆరోగ్యం ఏమవుతుందని వారు ప్రశ్నించారు. ఫిర్యాదులు చేస్తే తప్ప స్పందించని అధికారుల తీరును వారు దుయ్యబట్టారు. పీర్జాదిగూడ బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని పలు హోటల్లో దుర్గంధం కుళ్ళిన పదార్థాలను విజయవంతంగా అమ్ముతున్నారని, చిన్నారులు తాగి పాలను సైతం కల్తీ చేయడం దారుణమైన విషయమని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఇకనైనా అధికారులు తరచూ హోటల్లు పాల కేంద్రాలలో కల్తీ పదార్థాలు అమ్ముతున్న వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## డబ్బులకు అమ్ముడు పోతున్న...

# ఉప్పల్ టౌన్ ప్లానింగ్

- టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకట రమణపై ఉప్పల్ ఎమ్మెల్యే ఫైర్
- పేదోళ్ల ఇళ్ళను కూలగోడుతూ.. ఉన్నోడి దగ్గర డబ్బులు తీసుకుని వదిలేస్తున్నారు
- వెళ్లిపొమ్మంటే వెళ్లిపోతానని ఎదురు చెప్పిన ఏసీపీ



**ఉప్పల్, జూలై 2(నిఘా న్యూస్):** ఉప్పల్ బగాయత్ లో పర్మిషన్లు ఎన్ని ఉన్నాయి. పర్మిషన్ లు లేనివి ఎన్ని ఉన్నాయి ఒక్క దాని పైన అన్న చర్య తీసుకున్నావా అని ఉప్పల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ పై ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తూ అలసత్వం వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకటరమణను నిలదీశారు. మంగళవారం ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు అధ్యక్షతన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పేదలకు ఒకరకంగా, పెద్దలకు ఒకరకంగా వ్యవరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. 60 గజాలలో పేదలు ఇల్లు కట్టుకుంటే వారిని వేధిస్తూ కూల్చివేస్తున్నారని అదే వెయ్యి గజాల్లో 2000 గజాల్లో పర్మిషన్ లేకుండా అక్రమ నిర్మాణాలు చేస్తున్న వాళ్ల దగ్గర డబ్బులు తీసుకుని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఎండ కట్టారు.

ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ నియోజకవర్గం గా తీర్చిదిద్దాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అధికారులు అందరూ తమ డివిజన్లలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఉప్పల్ అభివృద్ధికి తోడ్పటుగా ఉంటూ ప్రజా సమస్యలు తీర్చడానికి అధికారులు ముందు ఉండాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ కార్పొరేటర్ గీత, మున్సిపల్ ఈ.ఈఎల్ నాగేందర్ నాయక్, జలమండలి జిఎం పి సంతోష్ కుమార్, డి ఈ చందనా చౌహాన్, ఈఈ.నాగమణి, ప్రాజెక్ట్ ఆఫీసర్ రమాదేవి నాతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# కడప స్టీల్ ప్లాంట్ కోసం... టిడిపి బిజెపిపై ఒత్తిడి తేవాలి

### ఓటమి నుండి వైసీపీ గుణపాఠం నేర్వాలి

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఏ. గఫూర్



**కడప, జూలై 2 (నిఘా న్యూస్):** కడప ఉపాధ్యాయ భవన్ మీటింగ్ హాల్ నందు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎంఏ గఫూర్ రెండవ రోజు సిపిఎం శాస్త్రీయ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించి మాట్లాడుతూ 2024 రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం ఘోర పరాజయానికి ప్రజలను నిందించడం వైసిపికి, జగన్ కు తగదని, వైసిపి, జగన్ స్వయంకృపరాధం కారణమని భావిస్తే, ఆత్మ పరిశీలన చేసుకుంటే, బాగుంటుందని వారు హితవు పలికారు. జగన్ సీఎంగా వ్యవహరించిన అహంకార ధోరణి, అక్ష సాదింపు చర్యలు, ప్రకృతి సంపదను దోచుకునే వారికి కొమ్ము కాయటం, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, ల్యాండ్ మాఫియా లను ప్రోత్సహించడం ప్రజలు హర్షించలేదన్నారు. వైసిపి ఓటమి నుండి గుణపాటాలు నేరవాలని లేకుంటే శాశ్వతంగా ప్రజలకు దూరం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రెండవ పెద్ద మిత్రపక్షంగా టిడిపి ప్రభుత్వం ఎం.పీ. సీట్లు ఉన్నాయని రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, ప్రత్యేక ప్యాకేజీ, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలపై, కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, లేకుంటే వైసీపీకి పట్టిన పరిస్థితి భవిష్యత్తులో టిడిపికి పడుతుందని వారు అన్నారు. ఈ క్లాసుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐ.ఎన్. సుబ్బమ్మ, ఏ.రామ్మోహన్, జి.శివకుమార్, బి.మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు వి.అన్వేష్, కె.శ్రీనివాస్ రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి, కే.శ్రీనివాసులు, కే.సత్యనారాయణ, లక్ష్మీదేవి, ఏడు నియోజకవర్గాల్లోని సిపిఎం మండల నాయకులు పాల్గొన్నారు.

# బ్యాంకులో ఉద్యోగి సూసైడ్




**సైదాబాద్, జూలై 2 (నిఘా న్యూస్):** నాంపల్లిలోని హైదరాబాద్ జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ మూడవ అంతస్తులు ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. సైదాబాద్ కు చెందిన నాల్గవ తరగతి ఉద్యోగి ఓంకార్ శేఖర్ చైర్మన్ బాత్ రూమ్ కిటికీ కి ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. కేసు నమోదు చేసుకుని అబిడ్స్ పోలీసులు మృతదేహాన్ని శివ పరీక్ష నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## జిహెచ్ఎంసికి చుట్టమైన

# అక్రమ నిర్మాణం

### ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం

**సికింద్రాబాద్, జులై 2 (నిఘా న్యూస్):** పరిధిలోని వారాసిగూడా అదో వాణిద్య సముదాయాల ప్రదేశం. ఇరవై ఫీట్ల రోడ్లు కూడా సరిగా లేని చౌరస్తా, అటువైపు ఓ మద్యం దుకాణం, ఇటువైపు ఓ మద్యం దుకాణం, మరోవైపు బేకరీలు, హెూటళ్లు, అరటిపండ్ల బండ్లు, పూల దుకాణాలు, చిన్న చిన్న వ్యాపారాలతో నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం. ఇవి కాదన్నట్లుగా అక్కడే ఆటో స్టాండ్, బస్ స్టాండ్, డైలీ కూలీల లేబర్ అడ్డా. అటు ముషీరాబాద్, విద్యానగర్,రాంనాగర్ మరోవైపు సికింద్రాబాద్ లను కలిపే చిన్న రహదారులున్న ప్రదేశం. అయితే కథ ఇక్కడ మొదలైంది ఎంతో గజిబిజిగా,బిజీగా ఉండే ఈ ప్రదేశం నుండి మహిళలకు, విద్యార్థులకు, ఉద్యోగులకు, పాదాచారులకు, వాహనదార్లకు, ఆర్టీసీ బస్సులకు ప్రయాణ%శీ% కు ఇబ్బందిగా ఉన్న ఈ చౌరస్తాలో, సందులో సడే మియా అన్నట్లు అనుమతులు లేని ఓ పెద్ద అక్రమ నిర్మాణం దీని వల్ల ఎన్ని ఇబ్బందులు ఎదురవుతున్న, పలుమార్లు ఫిర్యాదులు చేసిన అధికారులకు కనిపించడం లేదా, మా గోడు వినిపించడం లేదా, అని స్థానికులు విస్తు పోతున్నారు. సామాన్యులందరికీ కనిపించే అక్రమ నిర్మాణాలు అధికారులకు ఎందుకు కనిపించవు అని కోర్టు చివాట్లు పెట్టిన అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇదే అక్రమ నిర్మాణంపై ఫిర్యాదులు అధికమవడంతో టౌన్ ప్లానింగ్ అధికారులు భవనానికి ఎటువంటి నష్టం కలగకుండా కూల్చి వేతలు చేసి తమ పని అయిపోయింది అన్నట్లుగా వ్యవహరించడమే కాకుండా లో లోపల సదరు నిర్మాణదారునికి సహాయ సహకారాలు అందిస్తూ తమ ఉడత భక్తిని చాటుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారి జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ఈ




అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# జూలై 4న విద్యాసంస్థల బంద్

### ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు విద్యార్థి సంఘాల పిలుపు




**వనపర్తి, జూలై 2(నిఘా న్యూస్):** ఈ నెల 4న జరిగే రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేష్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్ లు పిలుపు నిచ్చారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసమర్థ ఎన్డీయే ప్రభుత్వాన్ని రద్దు చేయాలని,కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేసి ఇటీవల నెట్, నీట్ పరీక్షలు రాసి, నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. పి.హెచ్.డి అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, ఐఐటీ ముంబై నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘం నేతలపై అక్రమ కేసులు, నిర్బంధాలు యూనివర్సిటీలోనూ స్వేచ్ఛ, వ్యక్తీకరణ ప్రజాస్వామ్య అణిచివేత చర్యలను ఆపాలని డిమాండ్ చేశారు. పాఠశాలల మూసివేతను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ జూలై 4న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని కోరారు. విద్యాసంస్థల యాజమాన్యాలు స్వచ్ఛందంగా బందుకు సహకరించాలని, ఈ బందులో విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు భరత్, సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com